VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారం

RNI No.52722/90 సంపుటి : 35 సంచిక : 204 విశాఖపట్నం, 28 మే 2025 బుధవారం
E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## ఎన్టీఆర్.. పేరు కాదు ఓ బ్రాండ్



తెలుగు వారి గొప్పదనాన్ని అంతర్జాతీయంగా రెప రెపలాడించిన తెలుగు వెలుగు .. ఎన్టీఆర్. తెలుగువాళ్లు గర్వంగా తల పైకెత్తుకుని ఆయన మాకే సొంతం అని గర్వంగా చెప్పుకునే పేరు అది. నటుడిగా తెలుగు ప్రేక్షకుడి గుండెల్లో.. నాయకుడిగా తెలుగు వారి హృదయాల్లో ఆయన వేసిన ముద్ర శాశ్వతం. నటుడిగా, నిర్మాతగా, దర్శకుడిగా, రాజకీయవేత్తగా ఆయన ప్రయాణం చిరస్మరణీయం..

**నేడు నందమూరి జయంతి సందర్భంగా ప్రత్యేక వ్యాసం**

4వ పేజీలో..

# టీడీపీ చరిత్ర చెరిపేస్తే చెరిగేది కాదు

- కడప మహానాడు చరిత్ర సృష్టించబోతోంది..
- దశ దిశ నిర్దేశిస్తుంది
- పార్టీ అధినేత, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు

**కడప, విశాఖ సమాచారం:** దేవునికడపలో జరుగుతున్న ఈ మహానాడు చరిత్ర సృష్టించబోతోందని టీడీపీ అధినేత, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఈ మహానాడు దశ దిశ నిర్దేశిస్తుందని తెలిపారు. కడపలో మంగళవారం మహానాడు అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా చంద్రబాబు ప్రసంగించారు. "కడప గడ్డపై తొలిసారి మహానాడు ఏర్పాటు చేసుకుంటున్నాం. ఈ మహానాడు చరిత్ర సృష్టిస్తుంది. ఉమ్మడి కడప జిల్లాలో పదింటికి 7 స్థానాలు గెలిచాం. ఈసారి ఇంకొంచెం కష్టపడి పదికి పది గెలవాలి. 2024 ఎన్నికల్లో పార్టీ సాధించిన విజయం అసామాన్యం. 93 శాతం స్ట్రైక్‌రేట్ సాధించి అద్భుత విజయం సాధించాం. పార్టీ ఇంతటి విజయాన్ని సాధించిందంటే పసుపు సైనికులే కారణం. జనసేన, బీజేపీతో పొత్తు పెట్టుకున్నాం. ఏమీ ఆశించకుండా పార్టీ జెండా మోస్తున్న కార్యకర్తల వల్లే ఈ విజయం సాధ్యమైంది" అని చంద్రబాబు తెలిపారు.

**పీక కోస్తున్నా జై తెలుగుదేశం అన్నాడు**

"పార్టీ పని అయిపోయిందని మాట్లాడిన వాళ్లకు.. వాళ్ల పనే అయిపోయింది. 43 ఏళ్ల ప్రస్థానంలో దేశంలో ఏ పార్టీ ఎదుర్కోని సంక్షోభాలను ఎదుర్కొన్నాం. పాలనంటే హత్యా రాజకీయాలు, కక్షసాధింపులుగా గత ప్రభుత్వం మార్చేసింది. వైసీపీ విధ్వంస పాలనతో రాష్ట్రాన్ని సర్వ నాశనం చేసింది. దీన్ని ప్రశ్నించిన టీడీపీ కార్యకర్తలు,

మిగతా 2లో

### ఉరసాకు ఎకరం 99 పైసలకు ఇచ్చినట్టు నిరూపిస్తే రాజీనామా

**విపక్షానికి మంత్రి లోకేశ్ సవాల్**



**కడప, విశాఖ సమాచారం:** ఉరసా సంస్థకు 99 పైసలకు ఎకరా భూమి ఇచ్చినట్టు జగన్ నిరూపిస్తే.. రాజీనామాకు తాను సిద్ధమని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సవాల్ చేశారు. టీసీఎస్‌కు 99 పైసలకు ఇచ్చాం, ఉరసాకు మార్కెట్ ధరకే భూములు ఇచ్చామని తెలిపారు. విశాఖలో

- తరువాయి 2లో..



### అట్టహాసంగా 'మహా' పండగ



**కడప, విశాఖసమాచారం :** కడపలో టీడీపీ మహానాడు అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. పార్టీ అధినేత చంద్రబాబు మహానాడు ప్రాంగణం లోని చిత్తూరు పార్లమెంట్ ప్రతినిధుల నమోదు కేంద్రంలో పేరును రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ఫొటో ప్రదర్శనను తిలకించారు. ఎన్టీఆర్ విగ్రహానికి నివాళి అర్పించారు. ముఖ్య నాయకులను వేదికపైకి ఆహ్వానించి చంద్రబాబు పార్టీ జెండాను ఆవిష్కరించారు. వేదికపై మా ...(మిగతా 2లో)

## నాడు పటేల్ మాటలు విని ఉంటే ఉగ్ర భూతం ఉండేది కాదు

**- ప్రధాని మోదీ**



**గుజరాత్:** దేశ తొలి కేంద్ర హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ మాటలు విని ఉంటే.. భారత్‌లో ఉగ్రదాడుల పరంపర ఉండేది కాదని ప్రధాని మోదీ పేర్కొన్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా గుజరాత్‌కు వెళ్లిన ఆయన.. మంగళవారం పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సభలో ఆపరేషన్ సిందూర్ గురించి మాట్లాడారు. సీమాంతర ఉగ్రవాదాన్ని పోషిస్తున్న పాకిస్థాన్ ఉగ్రదాడులతో భారత్‌లో అలజడి సృష్టించాలని చూస్తే మౌనంగా ఉండబోమని హెచ్చరించారు. 'ఉగ్రవాదాన్ని పాక్ ఒక యుద్ధ వ్యూహంగా అనుసరిస్తోంది. దీన్ని భారత్ సమర్థవంతంగా ఎదుర్కొంటోంది. పాక్‌లో ఉగ్రవాదుల అంత్యక్రియలకు ప్రభుత్వ అధికారులు హాజరయ్యి, ప్రభుత్వ లాంఛనాలతో జరిపించారు. ఆ దేశ ఆర్మీ కూడా వారికి సెల్యూట్ చేసింది. ఉగ్రవాదం అనేది పరోక్ష యుద్ధం కాదని.. పాకిస్థాన్ యుద్ధ వ్యూహమని ఇది రుజువు చేస్తోంది. దానికి తగినట్లే స్పందిస్తాం. భారత్ ఎవరితోనూ యుద్ధం కోరుకోవట్లేదు. మేము శాంతంగా ఉండటంతో పాటు ఇతరులు అలాగే ఉండాలనుకుంటాం. కానీ, పరోక్ష యుద్ధంతో మా బలాన్ని పరీక్షిస్తే.. సహించేది లేదు' అని మోదీ పేర్కొన్నారు.

**నాడు పటేల్ మాట విని ఉంటే..**

1947 నాటి భారత విభజన గురించి మోదీ సభలో ప్రస్తావించారు. '1947లో భారత్ రెండు ముక్కలైంది. అదేరోజు రాత్రి కశ్మీర్‌లో తొలిసారి ఉగ్రదాడి జరిగింది. సాయుధ మూకల సాయంతో కశ్మీర్‌లోని కొంత భాగాన్ని పాక్ ఆక్రమించుకుంది. ఆ రోజున ఉగ్రవాదులను ఏరివేసి, ఆక్రమిత ...(మిగతా 2లో)

## డిజిటల్ కరెన్సీ ఉందిగా.. పెద్దనోట్లు ఎందుకు?

**రద్దుచేయాలని చంద్రబాబు సూచన**



**కడప, విశాఖసమాచారం:** దేశంలో పెద్ద నోట్లన్నీ రద్దు చేయాలని టీడీపీ అధినేత, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. కడపలో నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. పెద్ద నోట్ల రద్దుతో దేశంలో అవినీతి తగ్గించవచ్చని.. డిజిటల్ కరెన్సీ వచ్చాక పెద్ద నోట్లు అవసరం లేదని చంద్రబాబు పేర్కొన్నారు. "ప్రతి కార్యకర్త గర్వపడే పాలన ఇస్తున్నాం. హామీలన్నీ అమలు చేసే బాధ్యత నాది. సూపర్ సిక్స్ పథకాలు పూర్తి చేసి ప్రజల్లో నమ్మకాన్ని పెంచుతాం" అని చంద్రబాబు అన్నారు.



## అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా యోగోత్సవం

**స్పెషల్ సీఎస్ కృష్ణబాబు క్షేత్రస్థాయి పర్యటన.. అధికారులతో సమీక్ష**

**కార్యక్రమ ప్రణాళికలను వివరించిన కలెక్టర్ హరేంధిర ప్రసాద్**

**విశాఖపట్టణం, విశాఖ సమాచారం:** జూన్ 21న విశాఖపట్టణం వేదికగా జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవ ఏర్పాట్లను ప్రపంచ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా చేయాలని, చిన్నపాటి సమన్వయం లోపం కూడా తలెత్తకుండా విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (హెల్త్, మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్) ఎం.టి. కృష్ణబాబు అధికారులను ఆదేశించారు. యోగా దినోత్సవ ఏర్పాట్లు, క్షేత్రస్థాయి పరిస్థితుల పరిశీలన నిమిత్తం జిల్లాకు విచ్చేసిన ఆయన మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఇతర అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ...(మిగతా 2లో)

## సుక్మా జిల్లాలో 18 మంది మావోయిస్టుల లొంగుబాటు



**చర్ల:** ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో పోలీసుల ఎదుట 18 మంది మావోయిస్టులు మంగళవారం లొంగిపోయారు. పీఎల్‌జీఏ(పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ) బెటాలియన్‌లో చురుకుగా ఉన్న నలుగురితో సహా 18 మంది లొంగిపోయారు. వారిలో 10 మందిపై గతంలో మొత్తం రూ.38 లక్షల రివార్డు ప్రకటించారు. సుక్మా ఎస్పీ కిరణ్ చవాన్ ముందు వీరు లొంగిపోయారు. ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న నక్సల్ రహిత గ్రామ పంచాయతీ పథకం కింద ...(మిగతా 2లో)

## ఐపీఎల్ ముగింపు వేడుక భారత సైన్యానికి అంకితం




- 'సిందూర్' విజయానికి గుర్తుగా బీసీసీఐ నిర్ణయం
- జూన్ 3న అహ్మదాబాద్‌లో 45 నిమిషాల పాటు కార్యక్రమం
- సాయుధ బలగాల ఉన్నతాధికారులకు ప్రత్యేక ఆహ్వానాలు

**ముంబై:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2025 సీజన్ ముగింప ఉత్సవాలను భారత సాయుధ బలగాలకు అంకితమిస్తున్నట్టు బీసీసీఐ ప్రకటించింది. 'ఆపరేషన్ సిందూర్'లో మన సైనికులు చూపిన అసమాన ధైర్యసాహసాలకు గౌరవ సూచకంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు బీసీసీఐ వెల్లడించింది. జూన్ 3న అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో ఈ ముగింపు వేడుక జరగనుంది. సుమారు 45 నిమిషాల పాటు సాగే ఈ కార్యక్రమాన్ని పూర్తిగా సాయుధ బలగాల సేవలకు గుర్తుగా నిర్వహించనున్నారు. ...(మిగతా 2లో)

## క్లాస్‌లు ఎగ్గొట్టినా.. వీసా రద్దు

**విదేశీ విద్యార్థులకు అమెరికా వార్నింగ్**



**వాషింగ్టన్:** క్లాస్‌లకు హాజరుకాకపోతే వీసాను రద్దు చేస్తామంటూ భారత్ సహా విదేశీ విద్యార్థులను అమెరికా హెచ్చరించింది.పలు కారణాలతో విదేశీ విద్యార్థుల వీసాలను రద్దు చేస్తూ.. వారిని దేశం నుంచి బహిష్కరిస్తున్న అగ్రరాజ్యం అమెరికా తాజాగా మరో హెచ్చరిక చేసింది. తమ విద్యా సంస్థల్లో చదివే భారత్ సహా విదేశీ విద్యార్థుల గైర్హాజరు ఆధారంగా కూడా వీసాలను రద్దు చేస్తామని వార్నింగ్ ఇచ్చింది. ...(మిగతా 2లో)

2nd pages.qxd 5/27/2025 8:06 PM Page 2









# టీడీపీ చరిత్ర చెరిపేస్తే చెరిగేది కాదు..



(మొదటి పేజీ తరువాయి)

నాయకుల ప్రాణాలు తీశారు. వేటాడారు, వెంటాడారు.. అక్రమ కేసులు పెట్టారు. కానీ ఎత్తిన జెండా దించకుండా పోరాటం చేసిన మిమ్మల్ని అభినందిస్తున్నా. మన పసుపు సింహం, కార్యకర్త చంద్రయ్యను పీక కోస్తుంటే కూడా జై తెలుగుదేశం అని ప్రాణం వదిలాడు. ఆయనే మనకు స్ఫూర్తి. ఆ స్ఫూర్తే పార్టీని నడిపిస్తుంది" అని చంద్రబాబు అన్నారు.

**విలువలు తెచ్చిన ఏకైక పార్టీ..**

"ప్రతిపక్షంలో ఉండగా అవినీతి వ్యతిరేక పోరాటం చేశాం. అధికారంలో ఉంటే అవినీతి రహిత పాలన అందించాం. ప్రజల ఆస్తులు, హక్కులకు రక్షణ కల్పించాం. పాజిటివ్ పాలిటిక్స్‌తో రాజకీయాల్లో విలువలు తెచ్చిన ఏకైక పార్టీ తెలుగు దేశం. తెలుగు రాష్ట్రాల్లో ఏ పార్టీలో చూసినా.. టీడీపీ వర్సిటీలో చదివిన విద్యార్థులే. మన పార్టీ చరిత్ర చింపేస్తే చిరిగేది కాదు.. చెరిపేస్తే చెరిగేది కాదు. పార్టీ విధానాలు, ఆలోచనలు దేశంలోనే ప్రత్యేకంగా నిలిచాయి" అని చంద్రబాబు అన్నారు.

**టీడీపీ అంటే ఒక బ్రాండ్**

"కూటమిగా మూడు పార్టీలు కలిసి నడవాలి.. కలిసి గెలవాలి. సంక్షేమం, సంస్కరణలు, అభివృద్ధి.. ప్రతిదానికి టీడీపీనే ట్రెండ్ సెట్టర్. నిరుద్యోగులను ఐటీ ఉద్యోగులుగా మార్చి సత్తా చాటాం. బడుగు, బలహీన వర్గాలకు అధికారం చూపిన తొలి పార్టీ తెలుగు దేశం. అడిగే పరిస్థితి నుంచి శాసించే స్థాయికి బీసీలను తెదేపా తెచ్చింది. తెదేపా అంటే ఒక బ్రాండ్.. నీతి, నిజాయతీతో రాజకీయాలు చేస్తాం" "ఏడాదిలో మూడు విడతలుగా అన్నదాత సుఖీభవ ఇస్తాం. కేంద్రం ఇచ్చే రూ.6 వేలతో కలుపుకొని మూడు విడతల్లో రూ.20 వేలు ఇస్తాం. ఈ ఏడాది కేంద్రం తొలి విడత ఎప్పుడు ఇస్తే.. అప్పుడు రాష్ట్రం వాటా ఇస్తాం. ఆగస్టు 15 నుంచి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తున్నాం. రాష్ట్రంలో 5 రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్‌లు ప్రారంభిస్తున్నాం" అని చంద్రబాబు తెలిపారు.



# రాష్ట్ర భవిష్యత్తు కోసం ఆరు శాసనాలు: లోకేశ్



**కడప, విశాఖ సమాచారం:** పేదల కడుపు నిండా భోజనం పెట్టిన పార్టీ తెలుగుదేశం అని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ అన్నారు. కడపలో నిర్వహించిన మహానాడులో ఆయన మాట్లాడారు. తెలుగు జాతి కోసం పుట్టిన ఏకైక పార్టీ తెదేపా అని అన్నారు. "మనకు ప్రతిపక్షం కొత్తకాదు.. అధికారం కొత్త కాదు. భవిష్యత్తు కోసం ఆరు శాసనాలను ప్రతిపాదిస్తున్నా. అవి 1. తెలుగుజాతి విశ్వఖ్యాతి, 2. యువగళం, 3. స్త్రీశక్తి, 4. పేదల సేవల్లో సోషల్ రీఇంజినీరింగ్, 5. అన్నదాతకు అండగా, 6. కార్యకర్తలే అధినేత. అన్ని రంగాల్లో మన తెలుగువారు ప్రపంచంలోనే ముందుండాలి. పని చేసేవారిని ప్రోత్సహిస్తాం. ఎత్తిన పసుపు జెండా దించకుండా కార్యకర్తలు పార్టీకి కాపలా కాశారు. ప్రతి కార్యకర్తకు శిరస్సు వంచి పాదాభివందనాలు చేస్తున్నా. ఎన్టీఆర్.. పార్టీ పెట్టిన ముహూర్త బలం చాలా గట్టిది. తెలుగు వాళ్లు ఎక్కడ ఇబ్బంది పడినా స్పందించేది మన పార్టీనే. ప్రజలకు మరింత దగ్గరయ్యేందుకు ఎప్పటికప్పుడు నేతలు, కార్యకర్తలు కష్టపడాల్సిందే. ప్రణాళికలు సిద్ధం చేసి.. మహానాడులో చర్చించి నిర్ణయాలు తీసుకుందాం. తెలుగువారి ఆత్మగౌరవం పార్టీ సిద్ధాంతం" అని లోకేశ్ తెలిపారు.

# ఐపీఎల్ ముగింపు వేడుక భారత సైన్యానికి అంకితం

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా బీసీసీఐ ప్రతినిధి సైకియా మీడియాతో మాట్లాడుతూ, "'ఆపరేషన్ సిందూర్'లో మన సాయుధ బలగాలు ప్రదర్శించిన ధైర్యసాహసాలు, నిస్వార్థ సేవలకు బీసీసీఐ సెల్యూట్ చేస్తోంది. వారి వీరోచిత కృత్యాలు దేశానికి స్ఫూర్తినిస్తూ, మనల్ని కాపాడుతున్నాయి. వారికి నివాళిగా, ముగింపు వేడుకను సాయుధ బలగాలకు అంకితం చేయాలని నిర్ణయించుకున్నాం. క్రికెట్ మన దేశంలో ఒక మక్కువ కావచ్చు, కానీ దేశం, దాని సార్వభౌమాధికారం, సమగ్రత మరియు భద్రత కంటే ఏదీ గొప్పది కాదు. మన సాయుధ బలగాల పట్ల మేమెంతో గర్వపడుతున్నాం... వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం" అని వివరించారు. ముగింపు వేడుకకు సాయుధ బలగాల సీనియర్ అధికారులను ఆహ్వానించినట్లు సైకియా తెలిపారు. మ్యాచ్ సమయంలో స్టేడియంలో కొన్ని స్టాండ్లను కూడా సాయుధ బలగాల సిబ్బందికి కేటాయించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేశభక్తి గీతాలను ఆలపించడంతో పాటు, మిలిటరీ బ్యాండ్ ప్రదర్శన కూడా ఉండే అవకాశం ఉంది. ఇది దేశ వీరులకు ఒక గంభీరమైన నివాళిగా నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఐపీఎల్ 2025 గ్రాండ్ ఫినాలేకు ముందు ప్రముఖ గాయకులతో ఒక సంగీత విభావరిని కూడా ఏర్పాటు చేసేందుకు బీసీసీఐ సన్నాహాలు చేస్తోంది. జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది పౌరులు మరణించిన ఘటన అనంతరం, మే 7న భారత్ 'ఆపరేషన్ సిందూర్'ను చేపట్టిన విషయం తెలిసిందే. పాకిస్థాన్ మరియు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలపై ఈ ఆపరేషన్ ద్వారా కచ్చితమైన దాడులు నిర్వహించారు. ఈ పరిణామాల నేపథ్యంలో భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు పెరగడంతో ఐపీఎల్ 2025ను వారం రోజుల పాటు నిలిపివేశారు. కాల్పుల విరమణ ఒప్పందం ప్రకటించిన తర్వాత, మే 17న టోర్నమెంట్ తిరిగి ప్రారంభమైంది. ఐపీఎల్ తిరిగి ప్రారంభమైనప్పుడు కూడా బీసీసీఐ భారత సాయుధ బలగాల సేవలను గుర్తించింది. పలు వేదికలలో మ్యాచ్‌లు ప్రారంభమయ్యే ముందు ఆటగాళ్లు జాతీయ గీతాన్ని ఆలపించారు. స్టేడియంలలోని జెయింట్ స్క్రీన్లపై 'సాయుధ బలగాలకు ధన్యవాదాలు' అనే సందేశాలను ప్రదర్శించారు. 2019లో పుల్వామా ఉగ్రదాడి తర్వాత కూడా బీసీసీఐ సాయుధ బలగాలను గౌరవించింది. ఆ ఏడాది ఐపీఎల్ ప్రారంభోత్సవానికి మిలిటరీ బ్యాండ్‌ను ఆహ్వానించడంతో పాటు, సాయుధ బలగాల సంక్షేమానికి రూ.20 కోట్లు విరాళంగా ప్రకటించింది.

## థియేటర్ల బంద్‌లో పాల్గొన్న జనసేన నేతపై

# పవన్ ఆగ్రహం.. పార్టీ నుంచి తొలగింపు



**అమరావతి, విశాఖ సమాచారం :** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. జనసేన పార్టీ రాజమండ్రి ఇన్‌చార్జి బాధ్యతల నుంచి అత్తి సత్యనారాయణను తొలగించారు. పార్టీ సభ్యత్వం కూడా రద్దు చేశారు. థియేటర్ల బంద్ పిలుపు నిర్ణయంలో భాగస్వామిగా ఉన్నట్లు సత్యానారాయణపై ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో పవన్ ఈ నిర్ణయం తీసుకున్నారు. అత్తి సత్యనారాయణపై వచ్చిన ఆరోపణలు నిజమో.. కాదో తేలేవరకు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ మేరకు మంగళవారం అధికారిక ప్రకటన విడుదల చేశారు. కాగా, టాలీవుడ్ లో థియేటర్ల బంద్ ఇష్యు తీవ్ర రచ్చకు దారి తీసిన విషయం తెలిసిందే. పవన్ కల్యాణ్ ప్రధాన పాత్రలో వస్తోన్న హరిహర వీరమల్లు చిత్రాన్ని అడ్డుకోవడానికే బంద్ చేస్తున్నారనే ప్రచారం పెద్ద ఎత్తున సాగింది. ఓ నలుగురు కీలక నిర్మాతల హస్తం ఇందులో ఉందనీ వార్తలు వచ్చాయి. ఈ క్రమంలోనే అల్లు అరవింద్, దిల్‌రాజు వంటి ప్రొడ్యుసర్లు ప్రెస్‌మీట్ పెట్టి మరీ తమకు సంబంధం లేదని.. అనవసరంగా తమను ఈ ఇష్యులోకి లాగుతున్నారని చెప్పారు. ఇప్పటికే థియేటర్ల బంద్ ఇష్యులో ఏపీ సినిమాటోగ్రఫీ మినిస్టర్ కందుల దుర్గేశ్ విచారణకు ఆదేశించారు. సమగ్ర విచారణ అనంతరం చర్యలు తీసుకోనున్నారు. ఈ క్రమంలోనే ఆరోపణలు ఎదుర్కొంటున్న జనసేన నేత అత్తి సత్యనారాయణను పార్టీ నుంచి తొలగిస్తూ పవన్ ఉత్తర్వులు జారీ చేశారు.

# ప్రపంచ ప్రామాణికంగా భారత స్టాండర్డ్‌లు

**-నాదెండ్ల మనోహర్**

**ఢిల్లీ:** భారత స్టాండర్డ్‌లు ఇప్పుడు ప్రపంచ ప్రామాణికంగా మారుతున్నాయని ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బిఐఎస్) గవర్నింగ్ కౌన్సిల్ సమావేశానికి ఆయన హాజరయ్యారు. 2014-15లో భారత్‌లో కేవలం 2,000 స్టాండర్డ్స్ మాత్రమే ఉన్నాయని.. 2025 నాటికి ఆ సంఖ్య 23,000లకు చేరిందన్నారు. ప్రమాణీకరణ సంఖ్యను 55వేలకు పెంచడమే ప్రస్తుత ప్రభుత్వ లక్ష్యమన్నారు. భారత్ తయారు చేసిన స్టాండర్డ్స్ 95 శాతం హార్మొనైజ్డ్‌గా గుర్తింపు పొందాయని, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా సమన్వయం చేశారని వివరించారు. హాల్ మార్కింగ్ విషయంలో గణనీయమైన అభివృద్ధి జరుగుతోందన్నారు. ఇప్పటి వరకు దేశ వ్యాప్తంగా 371 జిల్లాల్లో బంగారం హాల్ మార్కింగ్ అమలులో ఉందన్నారు. దేశ వ్యాప్తంగా విస్తరణలో భాగంగా ప్రతి జిల్లాలో హాల్ మార్కింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. త్వరలో బులియన్ హాల్ మార్కింగ్ ప్రారంభిస్తామని, వెండి ఆభరణాలపై హాల్ మార్కింగ్ కోసం విధాన ప్రకటన చేస్తామని కేంద్రమంత్రి తెలిపారని నాదెండ్ల మనోహర్ చెప్పారు. భారత దేశంలో ప్రమాణాల పరిరక్షణ, నాణ్యత నియంత్రణ, వినియోగదారుల న్యాయ హక్కుల పరిరక్షణలో బీఐఎస్ పాత్ర స్పష్టంగా ప్రతిబింబిస్తోందన్నారు.

# అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా యోగోత్సవం

(మొదటి పేజీ తరువాయి)

పలు అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ కార్యక్రమాన్ని చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని, దాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, పక్కా ప్రణాళికలు సిద్ధం చేసుకొని కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించాలని సూచించారు. ఇటీవల జరిగిన నీతీ ఆయోగ్ సమావేశంలో కూడా ముఖ్యమంత్రి యోగా దినోత్సవం గురించి, నిర్వహణ, ప్రపంచ రికార్డు సాధించేందుకు అనుసరించే విధానాల గురించి వివరించారని గుర్తు చేశారు. దీన్నిబట్టి యోగా దినోత్సవ ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరూ గుర్తించాలని, దానికి తగ్గట్టుగా సన్నద్ధం కావాలని హితవు పలికారు. ప్రతి కంపార్ట్మెంట్ వద్ద అన్ని రకాల వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. తాగునీరు, మొబైల్ టాయిలెట్, ఓఆరెఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని చెప్పారు. వాలంటీర్ల సాయంతో కంపార్ట్మెంట్ లోపలికి వచ్చే వారిని సాంకతిక పరికరాలను ఉపయోగించి లెక్కించాలని, దానికి ముందుగా ప్రతి ఒక్కరికీ క్యూఆర్ కోడ్లను అందజేయాలని సూచించారు. కంపార్ట్మెంట్ వద్ద స్ట్రెచర్, మెడికల్ కిట్లను ఉంచాలని, ప్రతి రెండు, మూడు కంపార్ట్మెంట్లకు ఒకటి చొప్పున వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని, అంబులెన్సును అందుబాటులో ఉంచాలని సూచించారు. బారికేడిరగ్, లైటింగ్ ఇతర ఏర్పాట్లను పక్కాగా చేపట్టాలని ఆదేశించారు. దీనికి ముందు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ కమిషనర్ వీర పాండియన్, ఆయూష్ డైరెక్టర్ దినేశ్ కుమార్ లతో కలిసి ఆర్కే బీచ్ నుంచి భీమిలి వరకు కార్యక్రమం జరిగే వివిధ ప్రాంతాలను పరిశీలించారు.

**జూన్ 19న ఫుల్ డ్రెస్ రిహార్సల్**

జూన్ 19వ తేదీన ఫుల్ డ్రెస్ రిహార్సల్ కార్యక్రమం నిర్వహించాలని అధికారులకు కృష్ణబాబు సూచించారు. పూర్తి స్థాయిలో శిక్షణ పొందిన అన్ని వర్గాల భాగస్వాములతో ఆ రోజు కార్యక్రమం చేపట్టాలని పేర్కొన్నారు. ప్రధాన కార్యక్రమాన్ని దృష్టిలో ఉంచుకొని జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, కళాశాల్లో ప్రతి రోజూ ఒక గంట యోగా ప్రాక్టీస్ చేయించాలని, ఈ ప్రక్రియను పక్కాగా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. వైద్య విద్యార్థులను, నర్సింగ్ కళాశాల విద్యార్థులను, ఆయా శాఖలు, సంస్థల నుంచి ఉద్యోగులు, కార్మికులతో పాటు కుటుంబ సభ్యులను కూడా 21న జరిగే ప్రధాన కార్యక్రమంలో భాగస్వాములను చేయాలన్నారు. జిల్లాలో చేపట్టిన చర్యల గురించి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పీపీటీ సాయంతో వివరించారు.

కార్యక్రమంలో డీఐజీ గోపీనాథ్ జెట్టీ, డీసీపీ అజిత, వీఎంఆర్డీఏ కమిషనర్ కె.ఎస్. విశ్వనాథన్, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, భీమిలీ ఆర్డీవో సంగీత్ మాధుర్ ఇతర జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా 'మహా' పండగ



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న సీఎం చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)

తెలుగుతల్లికి గీతాలాపన చేశారు. మృతి చెందిన పార్టీ కార్యకర్తలకు, నేతలకు మహానాడు వేదికగా నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో 1,033 మంది చనిపోయినట్లు సోమిశెట్టి వెంకటేశ్వర్లు వెల్లడిరచారు. పహల్గాం ఉగ్రదాడిలో మరణించిన వారికి మహానాడులో సంతాపం తెలిపారు. 2024 ఎన్నికల్లో పార్టీ ఘన విజయం తర్వాత జరుగుతున్న తొలి మహానాడును మూడు రోజులపాటు నభూతో.. అన్న రీతిలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఇందులో పాలుపంచుకునేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు. పార్టీ మౌలిక సిద్ధాంతాలు, ఆరు సూత్రాల ఆవిష్కరణ, నియమావళి సవరణలపై నాయకులు మాట్లాడారు. పార్టీ జాతీయ అధ్యక్షుడి ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల చేశారు.

# ఉరసాకు ఎకరం 99 పైసలకు ఇచ్చినట్టు నిరూపిస్తే రాజీనామా

(మొదటి పేజీ తరువాయి)

5లక్షల ఉద్యోగాలు కల్పిస్తే ఇక విశాఖ నగరాన్ని అందుకోలేమన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఎంతో చేస్తోందని వ్యాఖ్యానించారు. మద్యం కుంభకోణంలో జగన్ వైఖరి దొంగే.. దొంగ దొంగ అన్నట్టుగా ఉందని ఎద్దేవా చేశారు.

# సుక్మా జిల్లాలో 18 మంది మావోయిస్టుల లొంగుబాటు

(మొదటి పేజీ తరువాయి)

సాధించిన విజయంగా దీన్ని ఎస్పీ పేర్కొన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్‌లో పెద్దఎత్తున మావోయిస్టులను భద్రతాదళాలు మట్టుబెట్టాయి. ఈ నేపథ్యంలో వీరు లొంగిపోయినట్లు తెలుస్తోంది.

# క్లాస్‌లు ఎగ్గొట్టినా.. వీసా రద్దు

(మొదటి పేజీ తరువాయి)

ఈ మేరకు భారత్‌లోని అమెరికా ఎంబసీ దీనిపై మంగళవారం ఓ ప్రకటన జారీ చేసింది. "విద్యాసంస్థ నుంచి డ్రాపౌట్ అయినా.. క్లాస్‌లు ఎగ్గొట్టినా.. విద్యాసంస్థకు చెప్పకుండా స్టడీ ప్రోగ్రామ్ నుంచి వెళ్లిపోయినా మీ స్టూడెంట్ వీసా రద్దవుతుంది. భవిష్యత్తులో ఎలాంటి అమెరికా వీసాలకైనా మీరు అర్హత కోల్పోతారు. సమస్యల బారిన పడకుండా ఉండేందుకు ఈ నిబంధనలకు అనుగుణంగా నడుచుకోండి. మీ విద్యార్థి వీసాను కొనసాగించుకోండి" అని యూఎస్ ఎంబసీ ఆ ప్రకటనలో వెల్లడించింది. విదేశీ విద్యార్థులపై ట్రంప్ సర్కారు కన్నెర్ర చేసిన సంగతి తెలిసిందే. పాలస్తీనా అనుకూల ఆందోళనల్లో పాల్గొన్న వారి దగ్గరుంచి.. చిన్న చిన్న ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడిన వారి వీసాలను కూడా రద్దు చేస్తూ స్వదేశాలకు పంపించేస్తున్నారు. వీరిలో కొందరు భారతీయులు కూడా ఉన్నారు. దీనిపై ఆయా విద్యార్థులు న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్నారు.

ఆప్టికల్ ప్రాక్టికల్ ట్రైనింగ్ వీసాలపై ఉన్న విదేశీ విద్యార్థులకు కూడా ఇటీవల యూఎస్ ఇమిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ హెచ్చరికలు జారీ చేసింది. ఓపీటీ ట్రైనింగ్‌ను ప్రారంభించిన 90 రోజుల్లోగా ఉపాధిపై స్టేటస్ తెలియజేయాలని, లేదంటే చట్టబద్ధ హోదాను కోల్పోతారని హెచ్చరించింది. ఈ క్రమంలోనే తాజా ప్రకటన వెలువడటంతో విదేశీ విద్యార్థుల్లో గందరగోళం నెలకొంది.

**విదేశాల్లో 18 లక్షల మంది భారతీయ విద్యార్థులు**

ఇదిలా ఉండగా విదేశాల్లో భారత విద్యార్థుల సంఖ్య 2025లో 18 లక్షలకు చేరుకుందని భారత విదేశాంగ శాఖ గణాంకాలు వెల్లడించాయి. 2023లో 13లక్షల మంది విద్యార్థులు ఉండగా.. ఈ ఏడాది ఆ సంఖ్య భారీగా పెరిగింది. ఇప్పటివరకు అమెరికాలోనే ఎక్కువ మంది భారతీయులు చదువుతుండగా.. గత కొంతకాలంగా వీరి సంఖ్య తగ్గుతోంది. ఇప్పుడు కెనడా, యూకేలో చదువుకునేందుకు ఆసక్తి చూపిస్తున్నట్లు విదేశాంగ శాఖ గణాంకాలు పేర్కొన్నాయి. గతేడాది అమెరికాలో రికార్డు స్థాయిలో 3,31,602 మంది భారతీయ విద్యార్థులు ఉన్నారు. కెనడాలో 1,37,608 మంది, యూకేలో 98,890 మంది చదువుకుంటున్నారు.

# నాడు పటేల్ మాటలు విని ఉంటే ఉగ్ర భూతం ఉండేది కాదు

(మొదటి పేజీ తరువాయి)

కశ్మీర్‌ను తిరిగి స్వాధీనం చేసుకోవాలన్న సర్దార్ వల్లభాయ్ పటేల్ సలహా విని ఉంటే.. భారత్‌లో ఉగ్రదాడుల పరంపర కనిపించేది కాదు.కానీ అప్పటి ప్రభుత్వ పెద్దలు ఆ మాటవినలేదు. అప్పటి నుంచి పర్యాటకులు, యాత్రికులు, పౌరుల లక్ష్యంగా ఉగ్రదాడులు జరుగుతూనే ఉన్నాయి. పహల్గాంలో జరిగింది కూడా అందుకు ఉదాహరణ' అని మోదీ వెల్లడించారు.

2nd pages.qxd 5/27/2025 8:06 PM Page 3



# బాలికలకు కిశోర వికాస కార్యక్రమం



**గోపాలపురం, (విశాఖ సమాచారమ్):-** కిశోర బాలికలు పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్యంగా జీవించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ రమణ అన్నారు. గోపాలపురం బీసీ కాలనీ స్కూల్లో మంగళవారం కిశోర వికాసం కార్యక్రమం నిర్వహించారు. బాలికలు విద్య, నైపుణ్యాలు కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వం మహిళలకు అన్నింటిలోను సమాన అవకాశలు కల్పిస్తుందని, సద్వినియోగం చేసుకోవాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత ఎంతో ముఖ్యమన్నారు. లైంగిక వేధింపులు, ఆత్మరక్షణ గూర్చి జిఎంఎస్.కె. లావణ్య అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది, వైద్యారోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## పోస్ట్ ఆఫీసుల ద్వారా ప్రజలకు చేరువ కానున్న సంక్షేమ పథకాలు



**గోపాలపురం, (విశాఖ సమాచారమ్):-** రాష్ట్ర ప్రభుత్వం అందజేసే సంక్షేమ పథకాలు పోస్టాఫీసుల ద్వారా ప్రజలకు అందజేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు డివిజన్ సూపరింటెండెంట్ కె. క్రిష్ణ గోపాలపురంలో మంగళవారం తెలిపారు. తమ పోస్టల్ ఖాతాలకు ఎన్ పి. సి ఐ లింక్ చేయడం ద్వారా ప్రభుత్వ పథకాల నగదు నేరుగా పోస్టల్ ఖాతాలో జమ అవుతాయన్నారు.

ఇందుకోసం సచివాలయ, పోస్టల్ సిబ్బంది కలిసి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నా మన్నారు. పోస్టల్ అకౌంటుకు యుపిఐ. సౌకర్యం కూడా ఉందన్నారు.

# పండగలా సరకుల పంపిణీ

**నర్సీపట్నం గ్రామీణం:** చౌక ధరల దుకాణాల ద్వారా పండగ వాతావరణంలో నిత్యావసర సరకుల పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నారు. వైకాపా ప్రభుత్వం ఎండీయూ వాహనాల ద్వారా వీధి చివరో, రోడ్డు పక్కనో నిత్యావసర సరకులు పంపిణీ చేసేది. కూటమి ప్రభుత్వం ఈ విధానాన్ని రద్దు చేసి గతంలో మాదిరి చౌకధరల దుకాణాల ద్వారా జూన్ ఒకటి నుంచి పంపిణీ చేయాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో గోదాముల నుంచి దుకాణాలకు సరకులను చేరవేస్తున్నారు. ప్రస్తుతం బియ్యం, పంచదార నిల్వలను దుకాణాలకు తరలిస్తున్నారు.

ఖర్చు తగ్గించుకునేలా మార్పు.. పెదబొడ్డేపల్లి మార్కెట్ యార్డులో పౌర సరఫరాల గోదాం ఉంది. ఇప్పటివరకు నర్సీపట్నం, గొలుగొండ మండలాల్లోని 84 దుకాణాలకు ఇక్కడి నుంచి సరకులు సరఫరా చేసేవారు. తాజాగా మాకవరపాలెం మండలంలో 20, రోలుగుంట మండలంలో 16, కోటవురట్ల మండలంలో రెండు దుకాణాలను ఈ గోదాము పరిధిలోకి తీసుకువచ్చారు. సమీప ప్రాంతాల్లోని డిపోలను పెదబొడ్డేపల్లి గోదాము పరిధిలోకి తీసుకురావడం వల్ల జిల్లా కేంద్రం నుంచి సరకు రవాణా ఖర్చులు ఆదా అవుతాయని చెబుతున్నారు. ఈ గోదాము పరిధిలో 59,057 రేషన్ కార్డులు ఉన్నాయి.

ఈ-పోస్, తూకం పరికరాలను సిద్ధం చేసుకోవాలని అధికారుల నుంచి డీలర్లకు ఆదేశాలొచ్చాయి. ధరలు, నిల్వల పట్టిక అందరికీ కనిపించేలా ఏర్పాటు చేయాలని, అధికారులను సంప్రదించేందుకు ఫోన్ నంబర్లను ప్రదర్శించాలని సూచనలొచ్చాయి. దుకాణాలను శుభ్రంగా ఉంచాలని, జూన్ 1న పూలతో అలంకరించాలని, ప్రజాప్రతినిధులు, వయోవృద్ధులను ప్రారంభ కార్యక్రమానికి ఆహ్వానించాలని పేర్కొన్నారు.

తాగునీరు, కూర్చునేందుకు బల్లలు ఏర్పాటు చేయనున్నారు. 65 ఏళ్లు దాటిన వారు, దివ్యాంగులకు ఇళ్లకు ప్రతినెలా ఐదో తేదీలోగా సరకులు తీసుకువెళ్లి అందజేయాలన్నది మార్గదర్శకం. వీరందరినీ వాట్సాప్ గ్రూప్‌గా ఏర్పాటు చేసి సమాచారం ఇవ్వాల్సి ఉంటుంది. ఈ నెల 29న ప్రయోగాత్మకంగా ట్రయల్ రన్ వేయనున్నారు. సాంకేతిక లోపాలుంటే వెంటనే సరిచేస్తారు. వినియోగదారులు సామాజిక దూరం పాటించేలా, మాస్కులు ధరించేలా చైతన్యం చేయాలని సూచనలొచ్చాయి. బియ్యం మినహా ఇతర సరకులకు నిర్ణీత నగదు యూపీఐ, డిజిటల్ విధానంలో చెల్లించేలా ప్రోత్సహించాల్సి ఉంటుంది.



**దివ్యాంగులకు, వృద్ధులకు ఇంటివద్దనే..**

జూన్ 1 నుంచి రేషన్ డిపోల ద్వారా సరకులు పంపిణీ చేపడుతున్నామని జిల్లా పౌరసరఫరాల అధికారి కె.మూర్తి పేర్కొన్నారు. సోమవారం పౌరసరఫరాల కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వాహనాల ద్వారా ఇంటింటికీ సరకులు పంపిణీ వ్యవస్థను ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. జిల్లాలో 1,069 రేషన్ డిపోల ద్వారా ఇకపై ప్రతి నెల 1 నుంచి 15 వరకు సరకుల పంపిణీ ఉంటుందన్నారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు తిరిగి సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు డిపోలు అందుబాటులో ఉంటాయన్నారు. 65 ఏళ్లు దాటిన వయోవృద్ధులు, విభిన్న ప్రతిభావంతులకు 5వ తేదీ వరకు మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఇంటి వద్దకు సరకులు అందిస్తామన్నారు. లబ్ధిదారులు రాష్ట్రంలో ఏ చౌక దుకాణం వద్ద నుంచైనా సరకులు పొందవచ్చన్నారు. రేషన్ కార్డుల్లో 7 సేవలకు సంబంధించి 21 వేల దరఖాస్తులు వచ్చాయన్నారు.

# విస్తృతంగా జరుగుతున్న ఇసుక, గ్రావెల్, మట్టి తవ్వకాలు

● చోడవరం తహసీల్దార్ కు పిర్యాదు ● "పవిత్రమైన శారద నది మౌనంగా విలపిస్తోంది, అక్రమ మైనింగ్ మాఫియా దాని గర్భాన్ని చీల్చేస్తోంది." ● "అక్రమ మైనింగ్ వల్ల రైతులకు నష్టాలు వాటిల్లుతున్నాయి." ● "అధికారుల నిర్లక్ష్యం కొనసాగితే, పార్టీ శ్రేణులు రోడ్లపైకి రావాల్సి వస్తుంది" ● జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ పివిఎస్ఎన్ రాజు

**చోడవరం, (విశాఖ సమాచారమ్):-** జనసేన పార్టీ చోడవరం నియోజకవర్గ ఇంచార్జి పివిఎస్ఎన్ రాజు పార్టీ నాయకులతో మంగళవారం చోడవరం మండల తహసీల్దార్‌ను కలిసి మండలంలోని పలు గ్రామాల్లో విస్తృతంగా జరుగుతున్న ఇసుక , గ్రావెల్ మట్టి అక్రమ తవ్వకాలు పై తీవ్రమైన ఆందోళనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ, గతంలోనూ ఈ సమస్యలు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఇప్పటికీ ఎలాంటి ప్రభావవంతమైన చర్యలు తీసుకోలేదని, అక్రమ తవ్వకాలు నిరాఘాటంగా కొనసాగుతున్నాయని చెప్పారు. ముఖ్యంగా శారద నది పరివాహక ప్రాంతాల్లో పెద్ద ఎత్తున అక్రమ మైనింగ్ జరుగుతున్నదని ఆయన వివరించారు. శేమునాపల్లి, గవరవరం, లక్కవరం, వెంకన్నపాలెం, నరసాపురం, రాయపురాజుపేట, గజపతినగరం, జుత్తాడ, భోగాపురం, అంభేరుపురం తదితర గ్రామాల్లో అక్రమ మైనింగ్ జరుగుతున్నదని చెప్పారు. ఈ కార్యకలాపాలు రైతుల సాగునీటి వనరులను దెబ్బతీస్తుండటంతో, వ్యవసాయ కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. లక్ష్మీపురం, వెంకన్నపాలెం, అడ్డురు ప్రాంతాల్లో చెరువుల నుంచి అక్రమంగా మట్టి తవ్వి అమ్మకాలు జరుపుతున్న దృక్కోణాన్ని ఆయన ప్రస్తావించారు. ఇది తీవ్ర అభ్యంతరకరమైనదిగా పేర్కొన్నారు.

ఈ ఆరోపణలకు మద్దతుగా ఫోటోలు, వీడియోలు, మరియు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టులు తహసీల్దార్‌కు ఇచ్చారు. శారద నది ఒడ్డున బహిరంగంగా తవ్వకాలు కళ్లెదురుగా జరుగుతుండగా, అధికారులు ఎట్లా చూస్తూ ఉండగలుగుతున్నారని రాజు గప్రశ్నించారు. "భూమి యజమానులకు సైతం నదీ పరివాహక ప్రాంతాల్లో తవ్వకాలు చేయడానికి అనుమతి లేదు, ఆ భూములు కేవలం సాగు కోసం మాత్రమే వాడాలి" అని స్పష్టం చేశారు. శారద నది మౌనంగా విలపిస్తుంది%ొ% మైనింగ్ మాఫియా దాని గర్భాన్ని చీలుస్తోంది" అని భావోద్వేగంగా వ్యాఖ్యానించారు. గ్రామ స్థాయి మరియు మండల స్థాయి అధికారులు తమ కర్తవ్యాలను నిర్వర్తించడంలో విఫలమవుతున్నారన్న ఆరోపణలపై తహసీల్దార్‌ను నిలదీశారు. ఇటువంటి నిర్వీర్యత వల్ల ప్రభుత్వం పట్ల ప్రజల్లో అభద్రతా భావం నెలకొంటుందనీ, ఈ విషయంలో కొందరు అధికారుల భాగస్వామ్యం ఉందన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయని ఆయన అన్నారు. రాజు తక్షణమే రెవెన్యూ, మైనింగ్, ఇరిగేషన్, పంచాయతీరాజ్, పోలీస్ తదితర శాఖల అధికారులతో గ్రామ మరియు మండల స్థాయి టాస్క్



ఫోర్స్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే, అక్రమ మైనింగ్ మూలంగా జరిగిన ఆర్థిక, పర్యావరణ నష్టాన్ని అంచనా వేయడానికి నిపుణుల కమిటీ ఏర్పాటు చేయాలని, ఈ అక్రమాల్లో భాగమై ఉన్నవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటివరకు అధికారులపై నమ్మకంతో ఉన్న జనసేన పార్టీ, ప్రభుత్వ భాగస్వామిగా సంయమనం పాటిస్తున్నామని , కానీ ఇకపై ప్రజల ఒత్తిడి మరియు అధికారుల నిర్లక్ష్యం దృష్ట్యా కఠినంగా వ్యవహరించక తప్పదని హెచ్చరించారు.

**తహసీల్దార్ వివరణ:**

రాజు విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న తహసీల్దార్ తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నదీ తీరాల్లోని అక్రమ తవ్వక ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం, గ్రామ సచివాలయాల్లో హెచ్చరిక బోర్డులు పెట్టడం మొదలైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. రెండు రోజుల్లోగా అక్రమ మైనింగ్ పూర్తిగా నిలిపివేయడమే లక్ష్యంగా, సంబంధిత శాఖల అధికారులతో కూడిన గ్రామ మరియు మండల స్థాయి టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

**మీడియా సమావేశంలో మాట్లాడిన రాజు:**

తహసీల్దార్‌తో సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన రాజు , గౌరవ ముఖ్యమంత్రి గారు మరియు ఉపముఖ్యమంత్రి గారు రాష్ట్ర అభివృద్ధి మరియు ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ లక్ష్యాల నెరవేరే క్రమంలో, జనసేన పార్టీ ప్రజలతో పాటుగా నిలబడి, ప్రత్యేకంగా రైతాంగ హితాన్ని పరిరక్షించేందుకు కట్టుబడి ఉందన్నారు. ఏ అధికారులైనా అక్రమ మైనింగ్ కార్యకలాపాల్లో పాల్గొంటే, ఆ వివరాలను ప్రభుత్వానికి తెలియజేస్తామని స్పష్టం చేశారు. అధికారులు చట్టాలను పాటించి ప్రజల హితాన్ని కాపాడాలని కోరారు. ఈ సమావేశంలో జనసేన నాయకులు, మరియు బాధిత గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# కేటుగాళ్ల కొత్త ఎత్తుగడ..



గండేపల్లి, జగ్గంపేట, కిర్లంపూడి, కార్లలో కుటుంబ సభ్యులతో వెళ్తున్నట్లు నటిస్తూ గంజాయి రవాణా చేస్తున్న ఏడుగురిని పోలీసులు అరెస్టు చేశారు. సోమవారం కాకినాడ జిల్లా జగ్గంపేట సర్కిల్ కార్యాలయంలో డీఎస్పీ శ్రీహరిరాజు తెలిపిన వివరాలివీ.. విశాఖ నగరానికి చెందిన ఎస్‌కె. షరీఫ్(32)తో పాటు.. ఎస్‌కె.మస్తాన్‌వల్లీ తన భార్య (35), కుమార్తె (19), మైనర్ కుమారుడితోనూ, బలిఘట్టంకు చెందిన కె.నాయుడు(29), సీహెచ్ సతీష్ (25)లు రెండు కార్లలో 163.25 కేజీల గంజాయితో బయల్దేరారు. వీరు కార్లలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన లాకర్లలో గంజాయి ప్యాకెట్లతో ఒడిశా నుంచి మహారాష్ట్రకు వెళుతున్నారు. ఈగల్‌టీం, జగ్గంపేట సీఐ వైఆర్‌కే శ్రీనివాస్‌కు వచ్చిన సమాచారంతో కిర్లంపూడి మండలం కృష్ణవరం టోల్‌గేట్ వద్ద సోమవారం ఉదయం వాహనాల తనిఖీలో వీరిని పట్టుకున్నారు. గంజాయి విలువ రూ.8.16 లక్షలుంటుంది. రెండు కార్ల విలువ 5.లక్షలు. వీరి వద్ద రూ.40వేల విలువైన ఎనిమిది స్మార్ట్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులను పెద్దాపురం కోర్టుకు తరలించిన అనంతరం, రిమాండ్‌కు రాజమహేంద్రవరం సెంట్రల్ జైలుకు తరలించనున్నట్లు డీఎస్పీ తెలిపారు.

## ఎంపీ కార్యాలయం లో బిజెపి కిసాన్ మోర్చా జిల్లా కార్యవర్గ సమావేశం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ ప్రతినిధి):-** అనకాపల్లి ఎంపీ క్యాంపు కార్యాలయం లో జిల్లా స్థాయి బీజేపీ కిసాన్ మోర్చా విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం మంగళవారం జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు జెవిఎస్ రాజు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు చిగురుపాటి కుమార స్వామి విచ్చేసి మాట్లాడుతూ కిసాన్ మోర్చా బలోపేతం తోనే బీజేపీ పార్టీ బలపడటం జరుగుతుంది, పార్టీ ని బలోపేతం చేసేలా జిల్లా లోని 600 పైచిలుకు పంచాయితీలలో కనీసం 5 గురు సభ్యులతో పంచాయితీ కమిటీలను వేసేలా నిర్ణయం తీసుకోవడం జరిగింది అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ అధ్యక్షులు ద్వరపురెడ్డి పరమేశ్వర రావు, రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పాకలపాటి రవి రాజు, జోనల్ ఇంచార్జిసాయి రామ్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ పట్టాభి ప్రసాద్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# రోజుకు 40వేల మందికి డీఎస్సీ పరీక్షలు



**అమరావతి, (విశాఖ సమాచారమ్):-** డీఎస్సీ ఆన్‌లైన్ పరీక్షకు పాఠశాల విద్యాశాఖ కసరత్తు చేస్తోంది. జూన్ 6 నుంచి జులై 6 వరకు ఆన్‌లైన్ పరీక్ష నిర్వహించనుంది. మే 30 నుంచి హాల్‌టికెట్ల డౌన్‌లోడ్‌కు అవకాశం కల్పించాలని భావిస్తోంది. రాష్ట్రంతోపాటు పొరుగు రాష్ట్రాల్లోని అన్ని కేంద్రాల్లో కలిపి 20వేల వరకు సీటింగ్ సామర్థ్యం ఉంది. రోజుకు రెండు సెషన్‌లుగా పరీక్ష నిర్వహించనున్నారు. ఈ లెక్కన రోజుకు 40వేల మంది పరీక్ష రాసేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

## లలిత కళల విభాగానికి జాతీయ స్థాయిలో గుర్తింపు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** ఆంధ్రవిశ్వవిద్యాలయంలోని లలిత కళల విభాగానికి జాతీయ స్థాయిలో గుర్తింపు ఉందని ఏయూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎ.నరసింహారావు తెలిపారు. శివాజీపాలెంలోని ఏయూ ఆర్ట్స్ కళాశాలలో బి.ఎఫ్.ఎ., ఎమ్.ఎఫ్.ఎ. విద్యార్థుల వార్షిక చిత్రకళా ప్రదర్శనను సోమవారం ఆయన ప్రారంభించారు. ఫైన్ ఆర్ట్స్ విద్యార్థులు జాతీయ స్థాయి పోటీల్లో రాణించి పలు పతకాలు అందుకున్నారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు గీసిన చిత్రాలు, వ్యర్థాలతో రూపొందించిన కళాఖండాలు ఆకట్టుకున్నాయి. ఈ ప్రదర్శన జూన్ 1వ తేదీ వరకు ప్రతిరోజు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు ఉంటుందని నగర ప్రజలు, కళాభిమానులు సందర్శించాలని విభాగాధిపతి డి.సింహాచలం కోరారు. విభాగ ఆచార్యులు శిష్టా శ్రీనివాస్, విశ్రాంత ఆచార్యులు వి.రమేష్, ఎం.ఆదినారాయణ, టి.సుధాకర్ రెడ్డి, బి.మహేశ్వరదాస్, మయూక కుమారిదేవి తదితరులు చిత్రకళా ప్రదర్శనను సందర్శించారు.

## విద్యార్థుల పాలిట శాపంగా మారిన కె.ఎమ్.ఆర్ కాలేజ్ : ఏబీవీపీ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** విశాఖపట్నం పీఎం పాలెంలో కేఎంఆర్ ప్రైవేట్ జూనియర్ కళాశాల యాజమాన్యం నిర్లక్ష్యం తారస్థాయికి చేరిందని, ఐదుగురు విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడిందని ఏబీవీపీ విశాఖ నగర శాఖ మండిపడింది. ఎంసెట్ పరీక్ష రాసి భవిష్యత్తుపై ఎన్నో కలలు కన్నా విద్యార్థుల ఆశయాల పై నీళు చల్లి, వారి చదువులతో ఆటలాడుతున్న యాజమాన్యంపై ఆ కళాశాల దగ్గర తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. దీనికి కారణమైన చర్యలు వారి పైన చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ డిమాండ్ చేసింది. లేనియెడల ఏబీవీపీ ఉద్యమ మార్గాన్ని ఎన్నుకుంటుందని హెచ్చరించింది.


ఆహ్వానము

నవ సాహితి ఇంటర్నేషనల్ & బొంబాయి తెలుగు సాహిత్య సమితి

ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవం

తేది : 28 మే 2025, సమయం : సా॥ గం॥ల 5.30ని॥లకు
వేదిక : పౌర గ్రంథాలయం, ద్వారకానగర్, విశాఖపట్నం

గురజాడ ఉత్తమ కవితా పురస్కార గ్రహీత : డాక్టర్ కె.జి. వేణు

విశిష్ట సాహితీ సేవా పురస్కార గ్రహీతలు : డాక్టర్ దామెర వెంకట సూర్యారావు, ఆచార్య వెలమల సిమ్మన్న

సభాధ్యక్షులు : ప్రొఫెసర్ జెర్రా అప్పారావు, తెలుగు శాఖ అధిపతి, ఆంధ్ర విశ్వకళా పరిషత్

ముఖ్య అతిథి : డాక్టర్ శ్రీరాం కుమార్ రుద్రాభట్ల, చైర్మన్, బొంబాయి తెలుగు సాహిత్య సమితి

విశిష్ట అతిథులు : శ్రీ సూరంపూడి వీరభద్రరావు, సంపాదకులు, విశాఖ సమాచారం
శ్రీమతి స్వాతి సోమనాథ్, డైరెక్టర్, సంప్రదాయ కూచిపూడి గురుకులం, శ్రీకాకుళం
శ్రీ కాపుగంటి ప్రకాష్, ప్రధానకార్యదర్శి గురజాడ సాంస్కృతిక సమాఖ్య

గౌరవ అతిథి : శ్రీ విజయ కుమార్ యజ్జల, గౌ॥ అధ్యక్షులు, జిల్లా బీసి ఎస్సీ ఎస్టీ గెజిటెడ్ అధికారుల సంఘం, సామాజిక సేవా కార్యకర్త

ఆహ్వానించువారు : డాక్టర్ గోపీచంద్, ప్రధాన కార్యదర్శి, నవసాహితి విశాఖ చాప్టర్

పరిచయాలు : శ్రీ పిల్లా వెంకటరమణ మూర్తి, కవి, విశ్రాంత అధ్యాపకులు
డాక్టర్ కొచ్చర్ల కోట వెంకట సత్యన్నారాయణ మూర్తి

నిర్వహణ : శ్రీ సుధాకర్ యడవల్లి, డాక్టర్ బి. రజని
శ్రీమతి మాధవి పేరి, శ్రీమతి ఉండవల్లి సుజాతా మూర్తి

సాంస్కృతిక కార్యక్రమం : సా॥ 6.00 నుండి 6.30 వరకు శ్రీమతి స్వాతి సోమనాథ్ శిష్యబృందం కూచిపూడి నృత్య విభావరి

శ్రీ ఎస్.వి. సూర్యప్రకాశరావు, వ్యవస్థాపక అధ్యక్షులు | శ్రీమతి ఝాన్సీ రాపర్తి, జాతీయ కన్వీనర్

నవసాహితి ఇంటర్నేషనల్



# ఎన్టీఆర్.. పేరు కాదు ఓ బ్రాండ్

## నేడు నందమూరి జయంతి సందర్భంగా ప్రత్యేక వ్యాసాలు





నటనకు ఓనమాలు నేర్పిన ఘనుడు.. జనం మెచ్చిన నాయకుడు

తెలుగు వారి గొప్పదనాన్ని అంతర్జాతీయంగా రెపరెపలాడిరచిన తెలుగు వెలుగు .. ఎన్టీఆర్. తెలుగువాళ్లు గర్వంగా తల పైకెత్తుకుని ఆయన మాకే సొంతం అని గర్వంగా చెప్పుకునే పేరు అది. నటుడిగా తెలుగు ప్రేక్షకుడి గుండెల్లో.. నాయకుడిగా తెలుగు వారి హృదయాల్లో ఆయన వేసిన ముద్ర శాశ్వతం. 295 చిత్రాల్లో ఆయన పోషించని పాత్రంటూ లేదు. ప్రతి పాత్రకు తన నటనతో ప్రాణం పోసిన నట దిగ్గజం ఎన్టీఆర్. ఆయన నటనకు ప్రజల్లో ఉన్న ఆదరణను చూసి సాధారణ మనుషులే కాదు.. ఎందరికో మార్గదర్శకులుగా నిలిచిన కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు పరమాచార్య సైతం పరవశమయ్యారు. 1978లో ఎన్టీఆర్‌కు విశ్వవిఖ్యాత నట సార్వభౌమ అనే బిరుదుని ప్రదానం చేశారు జగద్గురు. నటుడే కాదు.. మాన్యుడు – సామాన్యుడు.. తెలుగోడు.. మనోడు నందమూరి తారక రామారావు 102వ జయంతి నేడు. నటుడిగా, నిర్మాతగా, దర్శకుడిగా, రాజకీయవేత్తగా ఆయన జీవన ప్రయాణాన్ని ఓ సారి స్మరించుకుందాం.

సాధారణ రైతు కుటుంబంలో పుట్టి అంతర్జాతీయంగా తెలుగువారికి ఓ పేరుని తీసుకొచ్చిన ప్రయాణమే ఎన్టీఆర్. మనదేశం సినిమాతో మొదల్కెన ఆయన నట ప్రస్థానం పల్లెటూరి పిల్ల విజయంతో తొలి అడుగు వేసింది. అక్కడి నుంచి



ఆయన తిరుగులేని, ఎదురులేని ప్రస్థానం మొదల్కెంది. పౌరాణికం, జానపదం, చారిత్రకం, సాంఘికం ఇలా పాత్ర ఏద్కెనా అందులో ఒదిగిపోయి ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్ర వేయడం ఆయనకే సొంతం.

కృషి, దీక్ష, క్రమశిక్షణ, పట్టుదలతో తెలుగువారి పేరుని, గొప్పతనాన్ని విశ్వ విఖ్యాతం చేసిన ఘనత ఆయనది. షూటింగ్‌కు ట్కెమ్ అంటే ట్కెమ్‌కి హాజరయ్యేవారు. ఆయన ఆలస్యంగా వచ్చారనే సందర్భమే లేదు. అంత క్రమశిక్షణ ఆయన సొంతం.

**పౌరాణిక పాత్రలు..**

శ్రీరాముడ్కెనా, శ్రీకృష్ణుడ్కెనా ఇప్పటికీ తెలుగువారికి గుర్తుకొచ్చే రూపం ఎన్టీఆర్. లవకుశ, శ్రీరామాంజనేయ యుద్ధం వంటి చిత్రాల్లో శ్రీరామునిగా సమ్మోహితులను చేశారు. శ్రీరాముడంటే కేవలం రావణ సంహారం చేసిన దేవ దేవుడిగానే కాదు.. ఆ పాత్రలోని ఆవేదనను సైతం వెండితెరపై చక్కగా ఆవిష్కరించటం ఎన్టీఆర్‌కే చెల్లింది. ఇక ఎన్టీఆర్ పోషించిన శ్రీకృష్ణుడి పాత్ర గురించి ఎంత చెప్పినా తక్కువే. మురారి పాత్రలో నటించటం అంటే పరిపూర్ణ వ్యక్తిత్వాన్ని వెండితెరపై ఇనుమడిరప చేయాలి. తనద్కెన నటనా చాతుర్యంతో ఆ పాత్రకు ఓ విలక్షణతను సంపాదించి పెట్టారు ఎన్టీఆర్. ఆయన నటనకు శ్రీకృష్ణుడి రూపాన్ని తెలుగు ప్రేక్షకులు గుండెల్లో గుడిగా కట్టుకున్నారు. దాదాపు 43 చిత్రాల్లో రామారావు శ్రీకృష్ణుడిగా కనిపించి అలరించారు. ఇది మరే నటుడికి దక్కని అరుద్కెన అవకాశం.

పాత్ర ఏద్కెనా సరే అందులో పరకాయ ప్రవేశం చేసి ఆ పాత్ర అందరికీ గుర్తుండిపోయేలా చేయటం ఎన్టీఆర్‌కి మాత్రమే సాధ్యమైంది. రాముడు, కృష్ణుడే కాదు.. పరమేశ్వరుడిగానూ రౌద్రాన్ని వెండితెరపై సాక్షాత్కరింప చేయటం ఆయనకే చెల్లింది. ఇక అభిమాన ధనుడు సుయోధనుడిగా తారక రాముడు నటించిన తీరు ఇప్పటికీ మనం గుర్తు పెట్టుకున్నామంటే ఆయన ఆ పాత్రను పోషించిన విధానం మరెవ్వరికీ సాధ్యం కాలేదు. అహం, ఆత్మాభిమానం, గాంభీర్యం, రాజసం ఇలా అన్నీ లక్షణాలను ఒకే పాత్రలో ఇనుమడిరప చేసి నటించడటమంటే ఆషామాషీ కాదు. ఇక రావణ బ్రహ్మగా ఆయన నటన అనితర సాధ్యమనేలా నటించారు. ఆ పాత్రకు ఓ వైపు భక్తిని, మరో వైపు గర్వాన్ని చూపెడుతూ దానికి నాయకత్వాన్ని ఆపాదించి పెట్టారు.

**చారిత్రక, జానపద పాత్రలు**

ఇక చారిత్రక పాత్రలను ఎన్టీఆర్ పోషించి తనద్కెన ట్రెండ్ క్రియేట్ చేశారు. శ్రీకృష్ణ దేవరాయలు, చంద్ర గుప్తుడు, బ్రహ్మ నాయుడు, అక్బర్, వీర బ్రహ్మేంద్రస్వామి, అశోకుడు, శ్రీనాథుడు ఆయన నటన అసామాన్యం. ఆ పాత్రలను ఆయన తప్ప మరొకరు అంత గొప్పగా చేయలేరేమో అనేలా నటించటం ఆయన ప్రత్యేకత. పౌరాణిక, చారిత్రక పాత్రలను వన్నె తెచ్చినట్లే ఎన్టీఆర్ తన నటనతో జానపద చిత్రాల్లోనూ నటించి మెప్పించారు. పాతాళ భ్కెరవి, గులేబకావళి కథ, అగ్గిపిడుగు, ఏకవీర, రాజ మకుటం ఇలా ఎన్నో జానపద చిత్రాల్లో రాకుమారుడిగా కనిపించి మనసుల్లో గాఢమైన ముద్ర వేశారు.

**సాంఘిక పాత్రలు..**

ఇక సాంఘిక చిత్రాల్లో ఆయన పోషించిన నటన గురించి చెప్పాలంటే పెద్ద చరిత్రే అవుతుంది. ఓ పాత్ర గురించి గొప్పగా చెప్తే మరో పాత్రను తక్కువ చేసినట్లే అవుతుంది. రిక్షా తొక్కుకునే వ్యక్తి నుంచి జస్టిస్ పాత్ర వరకు మన నిత్య జీవితంలో చూసే పాత్రల్లో ఎన్టీఆర్ నటించి ఎన్టీఆర్ తన విలక్షణతను చాటుకున్నారు. యమగోల, కొండవీటి సింహం, వేటగాడు, అడవి రాముడు, డ్క్రెవర్ రాముడు, జస్టిస్ చౌదరి ఇలా ఎన్నో పాత్రల్లో ఆయన నటన అసామాన్యం.

**నిర్మాతగా.. దర్శకుడిగా తనద్కెన ముద్ర..**

నటుడిగా విభిన్న పాత్రలను పోషించి అలరించిన ఎన్టీఆర్ నిర్మాతగానూ, దర్శకుడిగానూ సినిమాలను రూపొందించి అభిరుచిని చాటుకున్నారు. నేషనల్ ఆర్ట్ బ్యానర్ పేరుతో చిత్ర నిర్మాణ రంగంలోకి ఎన్టీఆర్ అడుగు పెట్టారు. నటించి దర్శకత్వం వహించిన సీతారామ కళ్యాణం, దానవీర శూర కర్ణ, శ్రీరామ పట్టాభిషేకం, చాణక్య చంద్రగుప్త, బ్రహ్మర్షి విశ్వామిత్ర, సమ్రాట్ అశోక వంటి చిత్రాలు చూస్తే ఆయన శ్కెలిని, ప్రేక్షక నాడిని పట్టుకున్న తీరుని మనం గమనించవచ్చు.

కాగా, ప్రతిభను గుర్తించి వెన్నుతట్టి ప్రోత్సహించటంలో ఎన్టీఆర్ ఎప్పుడూ ముందుండేవారు. శోభన్‌బాబు, కాంతారావు, సత్యనారాయణ, చలపతిరావు వంటి ఎందరినో ఆయన ప్రోత్సహించారు. నటులనే కాదు, సి.నారాయణరెడ్డి, వేటూరి వంటి కవులను కూడా సినీ రంగం దిశగా అడుగులు వేసేలా ప్రోత్సహించింది కూడా ఎన్టీఆరే. నవరసాలను పలికించే అరుద్కెన నటుల్లో ఆయనే అగ్ర గణ్యుడు అనటంలో సందేహం లేదు.

# రాజకీయ ప్రభంజనం..



ఢిల్లీలోని కాంగ్రెస్ పెద్దలు తెలుగువారిని అవమానిస్తుంటే తెలుగువారి ఆత్మ గౌరవ నినాదంతో రాజకీయాల్లోకి అడుగు పెట్టారు ఎన్టీఆర్. ముఖానికి రంగు పూసుకునే వాడికి రాజకీయాలెందుకు అని అవమానించిన వారికి గుండెల్లో వణుకు పుట్టించారు. తెలుగు దేశం పార్టీని స్థాపించి చ్కెతన్య రథం ఎక్కి ఊరూరా తిరుగుతూ.. పార్టీ స్థాపించిన 9 నెలల్లోనే అధికారాన్ని చేపట్టారు. దశాబ్దాల రాజకీయ చరిత్ర ఉన్న కాంగ్రెస్‌ను మట్టికరిపించటమే కాకుండా రైట్ పర్సన్ ఇన్ రైట్ ట్కెమ్ అనే మాటను నిజం చేసి ఢిల్లీ నాయకులు ఆశ్చర్యపోయేలా తెలుగోడి సత్తాను చాటారు.

తెలుగు వారికి ఓ గుర్తింపు తెచ్చిన నాయకుడు ఎన్టీఆర్. మనకంటూ ఓ గుర్తింపు ఉండేది కాదు. మదరాసీలమే ముద్ర వేసుకుని ఉండే తెలుగువారికి ప్రపంచ యవనికపై ప్రత్యేకతను తీసుకొచ్చారు. తెలుగువారి అస్థిత్వాన్ని చాటడానికి ఎన్టీఆర్ రాజకీయాల్లోకి అడుగు పెట్టారు. ఆయన రాజకీయ ప్రవేశం ఓ సంచలనం. తెలుగుదేశం పార్టీని స్థాపించిన తొమ్మిది నెలల్లోనే తెలుగు రాజకీయాల్లో పెనుమార్పును సృష్టించి ముఖ్యమంత్రి అయ్యారంటే తెలుగు నేలపై ఆయన సాధించిన సంచలనం ఏంటో అర్థం చేసుకోవచ్చు. తెలుగు సినిమా ఉన్నంత కాలం ఎన్టీఆర్ పేరు ఎలా నిలిచిపోతుందో.. రాజకీయాల్లో కూడా ఆయనొక ప్రభంజనం.

తెలుగు జనతకు వందనం.. తెలుగు యువతకు అభివందనం.. తెలుగు మమతకు అభినందనం.. తెలుగు జాతికి శుభాభివందనం.. ఇది అన్న ఎన్టీఆర్ ప్రసంగాల్లో తొలి పలుకు.. ఆ పలుకు పెను సంచలనమైంది. తెలుగోడి సత్తాను జగమంతా చాటింది. సినిమా వాళ్లను చిన్నచూపుతో చూడకండి.. ఏదో ఒక రోజు వారు ప్రపంచాన్నే మార్చేయగలరు అని ప్రముఖ రచయిత బెర్నాడ్ షా మాటలను నిజం చేస్తూ చలనచిత్ర పరిశ్రమ నుంచి రాజకీయాల్లోకి వచ్చి పెను సంచలనాలకు తెరతీశారు ఎన్టీఆర్. సినీ ప్రియులకు ఎన్టీవోడు.. అభాగ్యులకు అన్న.. అభిమానులకు అన్నగారు.. ఒక్క మాటతో తెలుగు నేలను ఏకం చేసిన ఒకే ఒక్కడు నందమూరి తారక రామారావు. ఆయన పేరే ఓ తారక మంత్రం. పెను సంచలనం. తరగని చరిత్రకు.. చెరగని చరితకు ఆయన నిలువెత్తు రూపం. సినిమాలు, రాజకీయాల్లో ఎన్టీఆర్‌ది ఓ శకం. రాజకీయాల్లో విప్లవాత్మక నిర్ణయాలకు.. పెను సంచలనాలకు కేరాఫ్ అడ్రస్ ఎన్టీఆర్. రాజకీయాల్లో ఎన్టీఆర్ సమూల మార్పులకు ఆద్యుడు. రాజకీయం అంటే పెత్తందారులు.. భూస్వాముల హక్కుగా భావించే రోజుల్లో.. బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం పరిచయం చేసిన శక్తి. తన పార్టీకి తెలుగు దేశం అని పేరు పెట్టి తెలుగు శక్తి చాటిచెప్పారు. 1982లో టీడీపీని స్థాపించి చ్కెతన్య రథంపై సుమారు 75 వేల కిలోమీటర్ల మేర పర్యటించి రాజకీయ సునామీ సృష్టించారు. 1983లో తెలుగు నేలపై మొట్టమొదటి కాంగ్రెసేతర ముఖ్యమంత్రిగా ఎన్నిక్కె ఉమ్మడి ఏపీలో నవ శఖానికి నాంది పలికారు.

ఎన్టీఆర్ పార్టీ పెట్టినప్పుడు దేశవ్యాప్తంగా కాంగ్రెస్ అధికారమే ఉండేది. ఉమ్మడి ఏపీలో ఆ పార్టీని ప్రశ్నించే నాయకుడే ఉండేవారు కాదు. జాతీయస్థాయిలో జనతాపార్టీతోపాటు వామపక్ష పార్టీలు, కొన్ని ప్రాంతీయ పక్షాలు ఉన్నా.. కాంగ్రెస్ రాజకీయాలు తట్టుకుని నిల్చోవడం అంటే పెను సవాలే. కానీ, ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పాచికలు పారలేదు. ఎన్టీఆర్ ప్రభంజనం ముందు ఆ పార్టీ నిలవలేదు. 1983లో జరిగిన ఎన్నికల్లో 294 స్థానాల ఉమ్మడి ఏపీ శాసనసభలో 202 స్థానాలు గెలుచుకుని ఎన్టీఆర్ తొలి ప్రభుత్వం కొలువుదీరింది. కిలో రెండు రూపాయలకే బియ్యం, జనతా వస్త్రాలు





వంటి విప్లవాత్మక పథకాలకు శ్రీకారం చుట్టి పేదల సేవకే ప్రభుత్వం ఉన్నదని చాటిచెప్పారు. కూడు, గూడు, గుడ్డ నినాదంతో ప్రజలను ఆకట్టుకున్న ఎన్టీఆర్.. తన పాలనా కాలంలో బడుగు బలహీన వర్గాలకు గృహ వసతి కల్పించడంతోపాటు వారి కోసమే ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారు.

**రాజకీయాల్లో పెత్తందారీ వ్యవస్థపై పోరాటం**

రాజకీయాల్లో పెత్తందారీతనం పోవాలని భావించిన ఎన్టీఆర్.. తన పార్టీలో బడుగులకు పెద్దపీట వేశారు. యువకులకు పిలిచి టిక్కెట్లు ఇచ్చి ఎమ్మెల్యేలుగా గెలిపించారు. అప్పటివరకు ఒకటి, రెండు సామాజిక వర్గాల వారే పెద్ద పెద్ద పదవులను అలంకరించేవారు. ఎన్టీఆర్ దెబ్బతో మహామహులు రాజకీయ సన్యాసం తీసుకోవాల్సివచ్చింది. వారి స్థానంలో యువకులు కొత్తగా రాజకీయాల్లోకి వచ్చారు. ఇప్పుడు ఉన్న నేతల్లో చాలా మంది ఎన్టీఆర్ స్ఫూర్తితోనే రాజకీయాల్లోకి వచ్చారు. తానొక్కడే కాదు తనతోపాటు రాజకీయాల్లోకి వచ్చిన వారు కూడా స్వచ్ఛంగా ఉండాలని అనుకునేవారు ఎన్టీఆర్. అవినీతికి పాల్పడుతున్నారనే ఉద్దేశంతో తన మంత్రివర్గ సహచరుడిని ఏసీబీకి పట్టించిన చరిత్ర ఆయనది. ఈ ఒక్క ఉదాహరణతో ఎన్టీఆర్ జీవితంలో నీతి, నిజాయితీకి ఎంత విలువ ఇచ్చేవారో అర్థం చేసుకోవచ్చు.

నీతి, నిజాయితీ, నిర్భీతికి నిలువెత్తు రూపం ఎన్టీఆర్. అధికార దర్పానికి పూర్తిగా దూరం ఉండే ఎన్టీఆర్.. కేవలం ఒక్క రూపాయి వేతనం తీసుకునే సీఎంగా చరిత్రకెక్కారు. పెట్రోలు ధరలు పెరిగిపోవడంతో రాష్ట్ర ఖజానాపై భారం పడుతుందని.. ఆటోపై సెక్రటేరియట్‌కు వచ్చేంత సింప్లిసిటీ ఆయనకే సాధ్యం. భద్రతా కారణాలతో అధికారులు అంగీకరించకపోతే.. ప్రజాధనం వృథాగా ఖర్చు చేయడం ఇష్టంలేక తన ప్రైవేటు వాహనంలోనే ప్రయాణించి ఆ ఖర్చు కూడా తానే భరించిన గొప్పవ్యక్తిత్వం.

ప్రజలు తనకెంతో ఇచ్చారని.. తాను కూడా ప్రజలకు ఏదో చేయాలనే అనుక్షణం పరితపించే వ్యక్తిత్వం ఎన్టీఆర్ సొంతం. సీఎంగా ఎన్నో సంచలన నిర్ణయాలు తీసుకున్న ఎన్టీఆర్.. నడవడిక కూడా అంతే సంచలనం సృష్టించేది. మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, దేవుడి మాన్యాలకు పన్నులు రద్దు, బీసీలకు రాజకీయాల్లో రిజర్వేషన్లు, సంపూర్ణ మద్యనిషేధం ఇలా ఒకటేమిటి ఆయన అమలు చేసిన పథకాలు చరిత్రలో సువర్ణధ్యాయాన్ని లిఖించాయి. తన విలక్షణ వ్యక్తిత్వంతో ప్రజలను ఆకట్టుకున్న ఎన్టీఆర్‌లో ఓ మొండి ఘటం కూడా ఉంది. ఆయన ఏ నిర్ణయమైనా తీసుకుంటే.. ఇక వెనక్కి తిరిగి చూసేవారు కాదు. 1989లో ఆయన సీఎంగా ఉండగా, శాసనసభలో బడ్జెట్ ప్రవేశపెట్టక ముందే పత్రికల్లో ఆ సమాచారం రావడంతో మొత్తం మంత్రివర్గంతో రాజీనామా చేయించిన ధీశాలి. ఎవరు ఏమనుకుంటారో అనే సంకోచం అస్సలు ఉండేది కాదు. ఎవరు ఏమనుకున్నా.. ప్రజలకు మేలు చేసేది అయితే ఒకే చెప్పడమే తెలుసు. ఎన్టీఆర్ సీఎంగా ఉండగానే మహిళలపై వేధింపులకు సంబంధించిన అప్పటి బీజేపీ నేత విద్యాసాగర్‌రావు ప్రతిపాదించిన ప్రైవేటు బిల్లుకు మద్దతు పలికారు. ఇలా మహిళల పక్షపాతిగా నిరూపించుకున్న ఎన్టీఆర్ దేశచరిత్రలో తొలి ప్రైవేటు బిల్లుకు చట్టరూపం తెచ్చిన సీఎంగా చరిత్రలో నిలిచిపోయారు.

రాజకీయాల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించిన తొలి ముఖ్యమంత్రి



ఎన్టీఆరే. స్థానిక సంస్థల్లో యువకులు, బీసీల ప్రాతినిధ్యం పెరిగేలా ఎన్నో నిర్ణయాలు తీసుకున్నారు. దిగువస్థాయి నుంచి నాయకత్వం అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో ఎంపీపీ, జడ్పీ చ్కెర్మన్, మున్సిపల్ చ్కెర్మన్ పదవులకు డ్కెరెక్ట్ ఎలక్షన్ పెట్టి ఎందరో యువకులను రాజకీయాల్లోకి తెచ్చారు ఎన్టీఆర్. ఉమ్మడి ఏపీలో తొలిసారిగా ఏడుగురు బీసీ నాయకులు జిల్లా పరిషత్ చ్కెర్మన్లుగా ఎన్నిక కావడం ఎన్టీఆర్ పుణ్యమే. మూడు సార్లు సీఎంగా పనిచేసినా ఎలాంటి అవినీతి ఆరోపణలు లేకపోవడం ఆయన గొప్పతనాన్ని చాటిచెబుతోంది.

**జాతీయ రాజకీయాల్లోనూ..**

తెలుగుదేశం పార్టీని స్థాపించి ఉమ్మడి ఏపీలో తిరుగులేని శక్తిగా ఎదిగిన ఎన్టీఆర్.. జాతీయ రాజకీయాల్లోనూ తన ప్రత్యేకత చాటుకున్నారు. నేషనల్ ఫ్రంట్ చ్కెర్మన్‌గా పనిచేసి కాంగ్రెసేతర పార్టీ నాయకుడు ప్రధానమంత్రి అయ్యేందుకు విశేష కృషి చేశారు. ప్రాంతీయ పార్టీలను ఒక్కతాటిపైకి తెచ్చి కాంగ్రెస్ ప్రభుత్వ పతనానికి కారణమయ్యారు ఎన్టీఆర్. 1989లో ఎన్టీఆర్ సారథ్యంలోని నేషనల్ ఫ్రంట్ కూటమి అధికారం చేపట్టింది. ప్రధానిగా పనిచేసే చాన్స్ వచ్చినా వద్దనుకున్న ఎన్టీఆర్.. జాతీయ రాజకీయాల్లో చురుగ్గా ఉన్న విశ్వనాథ్ ప్రతాప్ సింగ్‌ను ప్రధాని చేసి తాను మాత్రం తెలుగు వారి



సేవకే పరిమితమయ్యారు. 1985లో మాజీ ప్రధాని ఇందిర హత్యానంతరం చెలరేగిన అల్లర్లు.. సానుభూతిపవనాలను తట్టుకుని 35 మంది ఎంపీలును గెలిపించుకున్నారు ఎన్టీఆర్. ఆ సమయలో దేశవ్యాప్తంగా మిగిలిన పార్టీలన్నీ అడ్రస్ గల్లంత్కెతే లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్షంగా అవతరించింది టీడీపీ. ఇలా జాతీయస్థాయిలో ప్రతిపక్ష పాత్ర పోషించిన ఏకైక పార్టీగా గుర్తింపు తెచ్చుకుంది టీడీపీ. తెలుగు రాష్ట్రాల్లో ఎన్ని రాజకీయ పార్టీలు వచ్చినప్పటికీ ఆయన సృష్టించిన రాజకీయ విప్లవాన్ని మరొకరు సృష్టించలేదంటే అతిశయోక్తి కాదు. అందుకే ఎన్టీఆర్ .. ది లెజెండ్ లివ్స్ ఆన్.

**– యామిజాల జగదీష్**

2nd pages.qxd 5/27/2025 8:06 PM Page 5



## సీఎం సహాయ నిధి చెక్కును బాధితులకు అందజేసిన కలెక్టర్, ఎమ్మెల్యే



**పరవాడ, (విశాఖ సమాచారమ్):-** పరవాడ మండలం ముత్యాలంపాలెం గ్రామంలో మంగళవారం రావాడ పంచాయతీకి చెందిన చుక్కా లక్ష్మీ అనారోగ్య సమస్యతో బాధపడుతూ వైద్యం కోసం ఎన్టీఆర్ ఆరోగ్య భరోసా పథకం సీఎం సహాయనిధి ద్వారా 4,65,978 రూపాయల చెక్కును అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గం శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు చేతుల మీదుగా బాధ్యత కుటుంబానికి అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైద్య పరంగా ఆపదలో ఉన్న వారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న సీఎం సహాయ నిధులు సద్వినియోగం చేసుకోవాలని పార్టీలకు అతీతంగా కేవలం అర్హత ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తామని అన్నారు. చెక్కు తీసుకున్నా బాధ్యత కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, పెందుర్తి శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబు కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచకర్ల ప్రసాద్ రావు, భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ కన్వీనర్ గొర్లి రామానాయుడు, ముత్యాలమ్మ పాలెం సర్పంచ్ చింతకాయల సుజాత ముత్యాలు, మండల జనసేన పార్టీ అధ్యక్షులు బొద్దపు శ్రీనివాస్ , కర్రీ కనకరాజు ,రావాడ సర్పంచ్ మోటూరు సన్యాసినాయుడు , ఎంపీటీసీ అర్జిల్లా రవి , సీనియర్ నాయకులు డొల్ల రామునాయుడు , ఇందుల రమణ ,బిగిడి రామ గోవింద్ ,కరణం నర్సింగరావు , చిన్నారావు,అశోక్ ,పిల్లా శివ కృష ,పిన్నిటి పార్వతి డాడీ భోగి లింగం ,నేటపల్లి మహేష్ ,గల్లా శ్రీనివాసరావు , బొంతకొల్ల పద్మ తదితరులు పాల్గొన్నారు.

## అవగాహనతోనే హెచ్ఐవీ నిర్మూలన

### ఆకట్టుకున్న వీధి నాటిక




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** అవగాహన తోనే హెచ్ ఐవీ నిర్మూలన సాధ్యపడుతుందన్న సందేశాన్ని ఇస్తూ కళాకారులు ప్రదర్శించిన వీధి నాటిక ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమాల్లో భాగంగా రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ శాఖ అధికారి నేతృత్వంలో లోవా ఎన్జీవో ఆధ్వర్యంలో మంగళ వారం ఉదయం నావెల్ డాక్ యార్డ్ సమీపాన గల లారీ ఆపరేటర్స్ అసోసియేషన్లో ఈ వీధి నాటక ప్రదర్శన జరిగింది. హెచ్ఐవి సోకిన వ్యక్తుల పట్ల వివక్ష చూపకూడదని, వారిని ముట్టుకున్న, వారు తిన్న కంచంలో మనం తిన్నా, వారి బట్టలు మనం వేసుకున్న వారికున్న హెచ్ఐవి మనకి సోకదని కళాకారులు నాటికలో చూపించారు. అటువంటి వారిని మనలో ఒకరిగా చూడాలి తప్పితే వారికి పట్ల వివక్ష చూపకూడదన్నారు. హెచ్ఐవి ఏఏ విధంగా సోకే అవకాశం ఉందో కళాకారులు నాటికలో వివరించారు. అనుమానం ఉంటే జిల్లా కేంద్ర ఆస్పత్రిలో ఉన్న ఐసీటీసీ సెంటర్కు వెళ్లి రక్త పరీక్ష చేసుకోవడం ద్వారా మనకు హెచ్ఐవి సోకిందో లేదో తెలుసుకోవచ్చున్నారు. హెచ్ఐవి సోకిందని తెలుస్తే ఏఆర్టీ సెంటర్ కి వెళ్లి డాక్టర్ ఇచ్చిన మందులను క్రమం తప్పకుండా వాడి, ఎక్సర్సైజులు చేస్తూ పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా అందరిలాగే హ్యాపీగా ఎక్కువ కాలం జీవించవచ్చున్నారు. నగరానికి చెందిన భద్రం ఫౌండేషన్ కళాకారులు ఆదినారాయణ, కుమారి, డేవిడ్ రాజ్, శివజ్యోతి, విజయ్, వైసాఖీ నాటికలో పాల్గొనగా ఎన్జీవో ప్రాజెక్ట్ మేనేజర్ గణేష్ గారు, ఎక్సెప్ట్ ప్రాజెక్టు మేనేజర్ అనీల్ కుమార్ తదితర ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కమలతోట గ్రామంలో మెడికల్ క్యాంపు



**అరకులోయ, (విశాఖ సమాచారమ్):-** సిపిఎం మండల కమిటీ సభ్యులు పి రామన్న కమల తోట గ్రామంలో పర్యటించి జ్వరాలతో ఉన్న ఆదివాసి గిరిజనులను పరామర్శించడం జరిగింది గ్రామం లో 30 మంది పైగా జ్వరాలతో ఇబ్బంది పడుతున్నారు వెంటనే మెడికల్ ఏర్పాటు చేయాలని కంప్లీట్ ఇవ్వడంతో వెంటనే మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగింది కమలతోట గ్రామంలో తరతరాల నుంచి పెద్దగడ్డ బురద నీళ్లు తాగుతూ అనారోగ్యంతో భాద పడుతూ ఉండెము సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మంచి నీరు సదుపాయం కల్పించాలని కంప్లీట్ ఇవడంతోమంచినీరు సదుపాయం కల్పిస్తామని అధికారుల గ్రామంలో రావడం జరిగింది అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో మంచినీరు బోరు మంజూరు చేయడం జరిగింది సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మంచినీరు కోసం అధికారులు దృష్టికి తీసుకెళ్లడంతో పాటు మా ఊర్లో మంచినీరు సమస్య పరిష్కారం అయిందని కమల తోట గ్రామస్తులందరూ కూడా ఆనంద వ్యక్తం చేశారు. సిపిఎం పార్టీ కి రుణపడి ఉంటామని గ్రామ ప్రజల ఆనంద రక్తం చేస్తున్నారు అభినందనలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. వైద్య సిబ్బంది కమల తోట గ్రామంలోవిష జ్వరాలు తగ్గేంతవరకు అందుబాటులో ఉంటామని వైద్య సిబ్బంది కూడా చెప్పడం జరిగింది. ఇంజనీర్ అధికారులు జేఈ గారు మంచినీరు బోరు మంజూరు చేసి రెండు రోజుల్లో మంచినీరు అందుబాటులో తీసుకొస్తామని గ్రామస్తులను జేఈ గారు గ్రామంలో పర్యటన చేసిన మంచినీరు మంజూరు చేయడం జరిగింది గ్రామ పెద్ద జి రాంబాబుబు ఎస్ సింహాద్రి. జి అప్పల రాజు తదితరులు పాల్గొన్నారు.

## రేపు విశాఖలో ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం

**పలు తీర్మానాలతో కూటమి ప్రభుత్వానికి నివేదిక**

**విశాఖ జిల్లా కార్యవర్గ సమావేశంలో జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల**



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్, ఏపీ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్, స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో గురువారం ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించనున్నట్లు జాతీయ జర్నలిస్టుల సంఘం (ఎన్ఎజే) కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, విశాఖ జిల్లా అధ్యక్షుడు పి. నారాయణలు తెలిపారు. మంగళవారం అక్కయ్యపాలెం కూడలిలోని ఓ ప్రయివేటు హోటల్లో విశాఖ జిల్లా సంఘం కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గంట్ల శ్రీనుబాబు, పి. నారాయణ్ లు మాట్లాడుతూ గురువారం ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్లాటినం జూబ్లీ హాల్ 2..లో ఉదయం 11 గంటలకు రాష్ట్ర కార్యవర్గం సమావేశం ప్రారంభం కానుందన్నారు. ఈ సమావేశానికి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలకు చెందిన 70 మంది ప్రతినిధులు హాజరుకానున్నట్లు చెప్పారు. సమావేశంలో తాము ఐదు తీర్మానాలను ప్రవేశ పెట్టి, వాటికి రాష్ట్ర కార్యవర్గం ఆమోదం తీసుకుంటామన్నారు. ఇందులో ప్రధానంగా వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ళు, ఇళ్ల స్థలాలు కేటాయించాలని, అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు మంజూరు చేయడంతోపాటు జర్నలిస్టుల సంఘాలకు కమిటీల్లో ప్రాతినిధ్యం కల్పించాలని, ప్రమాద బీమా వెంటనే పునర్దురించాలని, 11 రాష్ట్రాల్లో విజయవంతంగా అమలు చేస్తున్న పెన్షన్ విధానాన్ని ఆంధ్రప్రదేశ్ లో కూడా త్వరగా అమలు చేయాలని, పార్లమెంటులో చర్చించిన విధంగా ఏపీలో మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని, చిన్న, మధ్య తరహా పత్రికలకు ఎంప్యానెల్ తో సంబంధం లేకుండా ప్రభుత్వం ప్రకటనలు ఇచ్చి ప్రోత్సహించాలని తీర్మానాలు చేసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ కు నివేదిస్తామన్నారు. అంతేకాకుండా రాష్ట్ర మహాసభలకు ఆయా నేతలను ఆహ్వానించడం జరుగుతుందన్నారు. గురువారం నాటి సమావేశానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. ఆంజనేయులుతోపాటు పలు జిల్లాలకు చెందిన ముఖ్య కార్యవర్గ సభ్యులు హాజరు కానున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ విశాఖపట్నం జిల్లా కార్యదర్శి జి. శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పి.ఎస్. ప్రసాద్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ రంగ ధామం ఉపాధ్యక్షులు ఆనంద్, ఆంధ్రప్రదేశ్ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్ విశాఖ జిల్లా అధ్యక్షులు ఇరోతి ఈశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కింతాడ మదన్, అసోసియేషన్ ప్రతినిధులు మళ్ల త్రినాధ్, డిపి నాయుడు, జి ఆర్ ఎస్ రమేష్, స్మాల్ పేపర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జగన్మోహన్ రావు, కార్యదర్శి శ్రీనివాసరావు, కె.వి శర్మ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## విత్తనబంతులతో సామాజిక వనాలు పెంచడం అవసరం

● మన దేశీయ విత్తనాలను పరిరక్షించండి ● వేసవిలో మనం తినే పండ్ల విత్తనాలతో విత్తన బంతులు చేయండి ● అడవులు జీవరాశికి ఊపిరితిత్తులు ● ఎల్ టి కల్నల్ నీరజ్ కుమార్, కమాండింగ్ ఆఫీసర్, 13వ బెటాలియన్ ఎన్ సిసి ఆంధ్ర ప్రదేశ్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** విత్తన బంతులతో సామాజిక వనాలు పెంచడం అవసరం అని ఆంధ్ర ప్రదేశ్ ఎన్ సిసి 13వ బెటాలియన్ ఎల్ టి కల్నల్, కమాండింగ్ ఆఫీసర్ నీరజ్ కుమార్ అన్నారు. ఇందిరా గాంధీ జూలాజికల్ పార్కులో క్యూరేటర్ జి మంగమ్మ అధ్యక్షతన, గ్రీన్ క్లైమేట్ టీం వ్యవస్థాపక కార్యదర్శి జేవీ రత్నం నేతృత్వంలో మంగళవారం ఉదయం ఎన్ సీసీ క్యాడెట్లతో ఔషధ గుణాలు ఉన్న, పక్షులు గూళ్ళు పెట్టుకునే, పక్షులకు ఇతర జీవులకు ఆహారాన్ని ఇచ్చే చెట్ల విత్తనాలతో విత్తన బంతులు తయారు చేయించడం జరిగింది అని అన్నారు. పది వేల సంవత్సరాల క్రితం వ్యవసాయం చేయడం ప్రారంభించిన కాలం లో విత్తన బంతులు తయారు చేసి తమకు అవసరమైన చోట వనాలు పెంచారని ఆయన వివరించారు.

క్యూరేటర్ జి మంగమ్మ మాట్లాడుతూ మన దేశీయ విత్తనాలను పరిరక్షించడం ఆనంద దాయకం అన్నారు. విత్తన బంతులతో సామాజిక వనాలు పెంచడం చాలా మంచి కార్యక్రమం అన్నారు. ప్రతి ఏటా గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ తో కలిసి విత్తన బంతులు తయారు చేయడం జరిగుతోందన్నారు. వేసవిలో మనం తినే పండ్ల విత్తనాలతో విత్తన బంతులు చేయండి అని విద్యార్థులకు అవగాహన కల్పించారు. అడవులు జీవరాశికి ఊపిరితిత్తుల వలే పని చేస్తాయన్నారు.

ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ క్యూరేటర్ గోపాల నాయుడు, గ్రీన్ క్లైమేట్ టీం వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం, పీపుల్స్ పవర్ ఎన్జీవో ప్రతినిధులు, ఎన్ సి సి డిప్యూటీ క్యాంప్ కమాండెంట్ లెఫ్టినెంట్ కల్నల్ స్వర్నిం , సుబేదార్ మేజర్ శ్రీనివాస్, సుబేదార్ సుహాన్ సింగ్, సునీల్ సింగ్ రవీంద్ర సింగ్, అసోసియేట్ ఎన్సిసి అధికారులు కెప్టెన్ అనంత్ భాస్కర్, కెప్టెన్ ఎ. కల్యాణ్ అశోక్, కెప్టెన్ ఉమానాగేశ్వరి, లెఫ్టినెంట్ బి.సన్యాసిరావు, లెఫ్టినెంట్ సన్యాసి నాయుడు, సన్యాసిరావు, థర్డ్ ఆఫీసర్లు వెంకట్, భాస్కర్, వేదిక ,శేఖర్ , గ్రీన్ వాలంటీర్లు జె రాజేశ్వరి, ఐ కృష్ణ కుమారి, జె రవి తేజ తదితరులు పాల్గొని మాట్లాడారు.

## అకాల వర్షానికి కూలిన జన్ మన్ ఇళ్లకు నష్టపరిహారం చెల్లించాలి

**పాలికి లక్కు ఆదివాసి గిరిజన సంఘం జిల్లా నాయకులు డిమాండ్**



**జి.మాడుగుల, (విశాఖ సమాచారమ్):-** అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలం వంట్ల మామిడి పంచాయతీ నందిగరువు గ్రామంలో నిన్న కురిసిన అకాల వర్షానికి పాంగి లక్ష్మయ్య లింటల్ లెవెల్ లో కట్టిన ఇల్లు గోడలు పూర్తిగా ధ్వంసం అయ్యింది. ఆ కుటుంబం తమ కష్టాన్ని ధారబోసి రూపాయి రూపాయి పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం సహాయం చేసిన నిధులతో లింటా లెవెల్ వరకు కట్టిన గోడ వెనకాతల వైపు నుంచి పూర్తిగా పెద్ద పెద్ద బండ రాళ్ళు,అడ్డుగోడ కట్టిన రాళ్లు పడడంతో ఇల్లు పూర్తిగా గోడలు పగులు వచ్చి వెనకాతల గోడ పూర్తిగా ధ్వసమైంది. దీంతో ఆయనకి మూడు లక్షల 50 వేలు పూర్తిగా నష్టపోయారు వారికి ప్రభుత్వం వారు రెండు బిల్లులు చెల్లించింది. అది సరిపోకపోతే తన సొంత డబ్బులు పెట్టి లింటాల్ లెవెల్ వరకు కట్టుకున్న ఇల్లు పూర్తిస్థాయిలో కూలిపోయింది. దానివల్ల లక్ష్మయ్య పూర్తిగా నష్టపోయారు లక్ష్మయ్యకు ప్రభుత్వం ఆదుకోవాలని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా నాయకులు పాంగి లక్కు కోరారు. 11 మండలాల్లో పీఎం జన్మన్ ఇల్లు నిర్మాణం చేపట్టారు. ఇప్పటివరకు రెండు బిల్లులైన ఇల్లు ఉన్నాయి. అలాగే కొత్తగా నిర్మాణం చేసే వాటికి బిల్లులు కావాల్సి ఉంది. ఇలాంటి తరుణంలో వర్షాకాలం మొదలైందని దేనితో ఇల్లు పూర్తవక ఇటు బిల్లు లేక చిన్న చిన్న గుడిసెల్లో ఉండే పరిస్థితి ఏర్పడిందని. దీనిని గమనించి జిల్లా కలెక్టర్ వారు తక్షణమే ఆ ఇళ్లకు బిల్లులు చెల్లెంచి. ఇల్లనిర్మాణం పూర్తి చేసుకునేలా చొరవచుపించాలనిఅయన కోరారు. అలాగే పిఎం జన్మన్ ఇళ్లకు పెరిగిన లక్ష రూపాయలు తక్షణమే చెల్లించాలని దానితో ఆ లబ్ధిదారులు వాళ్ళ ఇళ్ళను నిర్మాణం చేపట్టగలుగుతారని.. లేనియెడల పిఎం జన్మన్ లబ్ధిదారులు తో భవిష్యత్తు లో ఆందోళనకు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నంది గురువు గ్రామస్తులు పాంగి లక్ష్మయ్య, కొర్ర రమేష్, దేవుడు రాజయ్య, చంటి కాఖరి దేవుడమ్మ,గేమ్మిలి పెద్దమ్మ, శాంతి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పదవీ విరమణ చేసిన హోంగార్డుకు ఆర్థిక సహాయం

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ బ్యూరో):-** అల్లూరి సీతారామరాజు జిల్లా, ఏపీ ఎస్ఈబీ సీలేరు శాఖలో డిప్యూటేషన్ పై హోంగార్డుగా విధులు నిర్వహించి ఇటీవల పదవీ విరమణ పొందిన కె.బ్రహ్మరాజుకు, అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆర్థిక సహాయం అందజేశారు. ఉమ్మడి అల్లూరి సీతారామరాజు మరియు అనకాపల్లి జిల్లాల్లో విధులు నిర్వహిస్తున్న హోంగార్డులు స్వచ్ఛందంగా విరమణ చెందిన సహోద్యోగికి ఒక రోజు డ్యూటీ అలవెన్స్ రూపంలో కూడగట్టిన రూ.4,07,965/-నగదు చెక్‌ను ఎస్పీ తన కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, "బ్రహ్మరాజు తన విధులను బాధ్యతాయుతంగా, విశ్వాసపాత్రంగా నిర్వర్తించారని, ఆయన సేవలు ప్రశంసనీయమైనవి" అన్నారు. హోంగార్డుల సంక్షేమం దృష్టిలో పెట్టుకొని, విధి నిర్వహణలో మరణించినా లేదా పదవీ విరమణ పొందిన హోంగార్డులకు ఆర్థిక సహాయం అందించేందుకు, ఈ



రెండు జిల్లాల్లో హోంగార్డులు స్వచ్ఛందంగా ఒక రోజు డ్యూటీ అలవెన్స్‌ను విరాళంగా అందించడం అభినందనీయమని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సూపరింటెండెంట్ ప్రతాప్ శేషయ్య, జూనియర్ అసిస్టెంట్ రమేష్ పాల్గొన్నారు.

## విద్య, ఉద్యోగ పరీక్షల ప్రత్యేకం!

## డీఎస్సీ సోషల్ స్టడీస్

### ఆఫ్రికా - ఒక చీకటి ఖండం

ఖండాలన్నింటిలో రెండో అతి పెద్ద ఖండం ఆఫ్రికా. ఇది 37చి ఉత్తర అక్షాంశం నుంచి 35చి దక్షిణ అక్షాంశం వరకు, 24చి పశ్చిమ, 58చి తూర్పు రేఖాంశాల మధ్య సుమారు 30.33 మిలియన్ల చ.కి.మీ. విస్తీర్ణంలో వ్యాపించి ఉంది. ఆఫ్రికా ఖండం ఉత్తర, దక్షిణాలుగా 8 వేల కి.మీ. పొడవు, తూర్పు, పడమరలుగా 7,400 కి.మీ. వెడల్పు ఉంది. ఆఫ్రికా ఖండం మీదుగా 0చి అక్షాంశరేఖ అయిన భూమధ్యరేఖ, 23 1/2చి ఉత్తర అక్షాంశమైన కర్కటరేఖ, 23 1/2చి దక్షిణ అక్షాంశమైన మకరరేఖలు ప్రయాణిస్తున్నాయి.

ఆఫ్రికా యూరప్ ఖండానికి అతి సన్నిహితంగా ఉన్నప్పటికీ దాన్ని చీకటి ఖండంగా పరిగణిస్తారు. 19వ శతాబ్దం చివరి వరకూ ఆఫ్రికా ఖండం గురించి పెద్దగా తెలియకపోవడం వల్ల ఐరోపావాసులు దాన్ని చీకటి ఖండం అని పిలిచేవారు. క్రీ.శ. 1840లో స్కాటిష్ మిషనరీ అన్వేషకుడైన లివింగ్‌స్టన్ మొదటిసారిగా ఆఫ్రికా అన్వేషణ మొదలుపెట్టాడు. ఆ తర్వాత 'రాయల్ జియోగ్రాఫికల్ సొసైటీ' కామెరూన్ అనే మరో అన్వేషకుడిని ఆఫ్రికాకు పంపింది.

లివింగ్‌స్టన్ మధ్య ఆఫ్రికా, టాంగాన్యికా, నియస్సా ప్రాంతాలను ఆవిష్కరించాడు.

కామెరూన్ కాంగో ప్రాంతాన్ని కనుక్కున్నాడు.

బెల్జియం రాజు లియోపోల్ట్ - II క్రీ.శ. 1879లో స్టాన్లీని ఆఫ్రికాకు పంపించడంతో అతడు తూర్పు ఆఫ్రికాకు సంబంధించిన విషయాలను ప్రపంచానికి తెలియజేశాడు.

యూరోపియన్‌లు 'నీగ్రో బానిసల' కోసం ఆఫ్రికాకు వచ్చేవారు. 19వ శతాబ్దం నాటికి ఐరోపావాసులు ఆఫ్రికా గురించి పూర్తిగా తెలుసుకున్నారు.

**ఆఫ్రికాలోని ముఖ్య పర్వతాలు**

**ముడత పర్వతాల్కైన అట్లాస్ పర్వతాలు**

**ఖండ పర్వతాల్కైన డ్రాకెన్స్‌బర్గ్ పర్వతాలు**

**ఎక్సోటిక్ నదులు**

ఉష్ణమండల ఎడారుల్లో నీటిని జీవానికి మారుపేరుగా పేర్కొంటారు. ఎడారుల మీదుగా ప్రవహించే నదులను ఎక్సోటిక్ / జీవనదులు అని పిలుస్తారు.

సహారా ఎడారి మీదుగా ప్రవహించే జీవనది - నైలు.

కలహరి ఎడారి మీదుగా ప్రవహించే జీవనది - ఆరెంజ్.

ఎడారుల్లో అక్కడక్కడ ఒయాసిస్సులు ఏర్పడతాయి. ఈ ప్రాంతాల్లో ఖర్జూరపుజాతి చెట్లు, గడ్డి పెరుగుతాయి.

**శీతోష్ణస్థితి**

ఆఫ్రికా ఖండంలో ప్రధానంగా ఉష్ణమండల శీతోష్ణస్థితి ఉంటుంది. ఈ ఖండం ఉత్తరార్ధ, దక్షిణార్ధ గోళాలు రెండింటిలో వ్యాపించి ఉండటం వల్ల ఆఫ్రికా ఖండంలో వైవిధ్యమైన శీతోష్ణ పరిస్థితులు ఉన్నాయి.

ఉత్తరార్ధ గోళంలో మే నుంచి అక్టోబరు వరకు వేసవికాలం ఉంటే దక్షిణార్ధ గోళంలో చలికాలం ఉంటుంది.

ఉత్తరార్ధ గోళంలో నవంబరు నుంచి ఏప్రిల్ వరకు చలికాలం ఉంటే దక్షిణార్ధ గోళంలో వేసవి కాలం ఉంటుంది.

ఆఫ్రికా ఖండం సరాసరి ఉష్ణోగ్రత: 20చి%జ.

ఆఫ్రికా ఖండంలో నాలుగు రకాల శీతోష్ణస్థితులు ఉన్నాయి.

**భూమధ్యరేఖా శీతోష్ణస్థితి**

ఈ ఖండంలో కాంగోనది హరివాణంలోని దేశాలు గేబన్, కాంగో, జైరే, కెమెరూన్, టాంజానియా, సెంట్రల్ రిపబ్లిక్, మొజాంబిక్, లైబీరియా, ఐవరీకోస్టు దేశాల్లో భూమధ్యరేఖా శీతోష్ణస్థితి ఉంటుంది. భూమధ్యరేఖ ప్రాంతంలో భూగోళం చుట్టూ ఏర్పడిన అల్పపీడన మేఖలను 'డోల్డ్రమ్స్' అంటారు. డ్రోల్డమ్స్ అంటే ప్రశాంత పవనాలు. ఆఫ్రికా ఖండంలోని కెమెరూన్ శిఖరం ప్రపంచంలో అత్యధిక వర్షపాతం సంభవించే ప్రదేశాల్లో నాలుగో స్థానాన్ని ఆక్రమించింది. ఈ ప్రాంతంలో పర్వతీయ వర్షపాతం ఎక్కువగా సంభవిస్తుంది.

**సుడాన్ రకపు శీతోష్ణస్థితి**

భూమధ్యరేఖ శీతోష్ణస్థితికి ఇరువైపుల ఉన్న పర్వతాల వెలుపల సుడాన్ రకపు శీతోష్ణస్థితి ఉంది.

**ఉష్ణమండల సవన్నా రకపు శీతోష్ణస్థితి**

ఆఫ్రికా ఖండంలోని సెనెగల్, గినియా, మాలి, నైజర్, ఛాడ్, సుడాన్, నైజీరియా, అంగోలా, జింబాబ్వే, ఇథియోపియా, మడగాస్కర్ ద్వీపం పశ్చిమ తీరంలో ఉష్ణమండల సవన్నారకపు శీతోష్ణస్థితి ఉంది. ఉష్ణమండల ఎడారుల నుంచి వేడిగా, పొడిగా ఉండే దుమ్ముతో కూడిన బలమైన గాలులు వీస్తాయి. ఈ ప్రాంతంలో సరాసరి ఉష్ణోగ్రత 32చి %ఽ% కంటే ఎక్కువ.

**మధ్యధరా శీతోష్ణస్థితి**

మధ్యధరా సముద్రతీర ప్రాంత దేశాల్కైన 1. ట్యునీషియా, 2. అల్జీరియా, 3. మొరాకో దేశాల్లో మధ్యధరా శీతోష్ణస్థితి ఉంది. ఈప్రాంతం సరాసరి ఉష్ణోగ్రత 22చి%జ% కంటే తక్కువ.

**ఆఫ్రికాలో ప్రవహించే నదులు**

**నైలు నది:** ప్రపంచంలో పొడవైన నది నైలు. ఆఫ్రికాలోని విక్టోరియా నుంచి ప్రారంభమై సహారా ఎడారి మీదుగా ప్రయాణించి మధ్యధరా సముద్రంలో కలుస్తుంది. ఈజిప్ట్‌ను 'నైలునదీ వరప్రసాదం' అని పిలుస్తారు.

ఆరెంజ్ నది: డ్రాకన్స్‌బర్గ్ పర్వతాల్లో జన్మించి, కలహరి ఎడారి మీదుగా ప్రయాణించి అట్లాంటిక్ మహాసముద్రంలో కలుస్తుంది.

జాంబెజీ నది: కటంగా పీఠభూమిలో జన్మించి, హిందూ మహాసముద్రంలో కలుస్తుంది. జాంబెజీ నదిపై ఉన్న విక్టోరియా జలపాతం 108 మీటర్ల ఎత్తు నుంచి జాలువారుతూ సందర్శకులను ఆకర్షిస్తుంది.

ఇవేకాకుండా ఆఫ్రికా ఖండంలో కాంగోనది, నైజర్, లింపోపో నదులు ప్రవహిస్తున్నాయి.

**ఆఫ్రికా - ఉప్పునీటి సరస్సులు**

ఆఫ్రికా ఖండంలోని ఎడారి ప్రాంతంలో సరస్సులు ఉండటం వల్ల, తక్కువ వర్షపాతం వల్ల, ఎడతెరపి లేకుండా సరస్సులోని నీరు ఆవిరై లవణాలు మిగిలిపోతున్నందువల్ల, సరస్సుల నుంచి బయటకు ప్రవాహాలు లేనందు వల్ల, నీటిలో కరిగిన లవణాల గాఢత ఎక్కువై నీటికి ఉప్పదనం ఎక్కువవుతుంది.

ఈ ఖండంలో న్యాసా, విక్టోరియా, గామి, చాద్ సరస్సులు ఉన్నాయి. వీటిలో 'చాద్, గామి' ఉప్పునీటి సరస్సులు.

**విక్టోరియా జలపాతం**

జాంబెజీ నదిపై ఉన్న విక్టోరియా జలపాతం వెడల్పు 1.7 కి.మీ. ఇది 108 మీటర్ల ఎత్తు నుంచి జాలువారుతూ పర్యటకులను విశేషంగా ఆకర్షిస్తోంది. జాంబియా, జింబాబ్వే దేశాల్లోని జాతీయ పార్కుల్లో నుంచి చూస్తే విక్టోరియా ప్రకృతి సౌందర్యం సంపూర్ణంగా కనిపిస్తుంది.

- డా.పి.వి.రామ్, ఎం.ఏ, బి.ఈడి, పి.హెచ్.డి
విశాఖ సమాచారమ్ 9553574250

# ఉపాధి శ్రామికులు భిక్షాటన



దేవరాపల్లి, (విశాఖ సమాచారమ్):- ఉపాధి హామి బకాయిలు చెల్లించాలని శ్రామికులు భిక్షాటన కార్యాక్రమం, చేపాట్టారు. మంగళవారం దేవరాపల్లి నందిపల్లి కోత్తపల్లి శ్రీరాపురం గ్రామాల్లో ఉపాధి శ్రామికులతో పని ప్రదేశాల్లో సమావేశాలు ఎర్పాటు చేసిన అనంతరం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయకార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డి వెంకన్న మట్లాడారు,ఉపాధి హామీ పథకం అమలు అస్తవ్యస్తంగా మారిందని దుయ్య బట్టారు రాష్ట్ర వ్యాప్తంగా.27 లక్షల శ్రామికుల కుటుంబాలకు రూ.8500 కోట్ల మేర కూలీ డబ్బులు బకాయి లుండటంతో పేదలు ఆకలితో అలమటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఈపథకం కింద పని చేసే దాదాపు 15 వేల మంది ఉద్యోగులు,సిబ్బంది మూడు నెలలుగా వేతనాలు అందక విలవిల్లాడిపోతు న్నారని తెలిపారు.గ్రామాల్లో వ్యవసాయ పనులు దొరకని ప్రస్తుత వేసవి రోజుల్లో ఉపాధి హామీ పథకం పై ఆధారపడి జీవించే పేదల పరిస్థితి దయ నీయంగా మారిందని అన్నారు నిబంధనల ప్రకారం.. ఉపాధి హామీ పథకం పనుల్లో పని చేసే శ్రామికులకు 15 రోజుల లోపే వారి పనికి సంబంధించిన కూలీ డబ్బులు చెల్లించాల్సి ఉంటుందని అయితే, రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 27 లక్షల పేద కుటుంబాలకు సంబంధించిన 39 లక్షల మంది పేదలకు మార్చి 20 నుండి పది నెలలుగా చేసిన శ్రామికులకు కూలీ డబ్బులు చెల్లించ లేదని తెలిపారు.ఇలాగైతే ఎలా బ్రతకలానాంటు కూలీలు అడుక్కుతింటున్నారని తెలిపారు మరోవైపు.మెటీరి యల్ కేటగిరిలో గ్రామాల్లో సిమెంట్ రోడ్లు, తదితర పనులు చేసిన వారికి రూ.3000 కోట్లు ప్రభుత్వం చెల్లించాల్సి ఉందని అధికార వర్గాలే పేర్కొన్నాయని,తెలిపారు మరోవైపు ఉపాధి హామీ పథకం కార్యక్రమాల పర్య వేక్షణకు మండల కంప్యూటర్ సెంటర్ల (ఎంసీసీ) లో పని చేసే టెక్నికల్ అసిస్టెంట్లు (టీఏ) పిల్డ్ అస్టేట్లు మొదలు రాష్ట్ర స్థాయి కార్యాలయంలో పనిచేసే దాదాపు ఏడు వేల మంది వివిధ స్థాయిల ఉద్యోగుల వరకు ఫిబ్రవరి నెల నుండి వేతనం ఇప్పటి వరకు చెల్లించలేదని తెలిపారు గ్రామ స్థాయిలో ఉపాధి హామీ పథకం పను లను నిత్యం పర్యవేక్షించే ఫీల్డు అసిస్టెంట్లకు,రాష్ట్ర స్థాయి గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కార్యాలయంలో పనిచేసే కొన్ని కేటగిరీల ఉద్యోగులు 8 వేల మందికి మార్చి నెల నుంచి వేతనం ఇవ్వలేదన్నారు మొత్తంగా దాదాపుగా 15 వేల మందికి జీతాలు ఇవ్వక పోవడంతో వారి పరిస్థితి దయ నీయంగా మారిందని ఆగ్రహం వ్యక్తంచేశారు ఇంతటి దౌర్భగ్యపు పరిస్థితులు మునుపు ఎన్నడు లేవని చేసిన పనులకు వెంటనే బిల్లులు చెల్లించాలి డిమాండ్ చేసారు ఈకార్యక్రమం లో అదిక సంఖ్యలో ఉపాధి కూలీలు పాల్గోన్నారు.

## అంగరంగ వైభవంగా స్వామి వారి నిత్య కల్యాణం



సింహాచలం, (విశాఖ సమాచారమ్):- ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

## పది పరీక్షల్లో ఉత్తమ ఫలితాల సాధనకు ఇప్పటి నుండే ప్రణాళికలు

### ప్రధానోపాధ్యాయుల వర్క్ షాప్‌లో కలెక్టర్ దినేష్ కుమార్

జి.మాడుగుల, (విశాఖ సమాచారమ్):- రానున్న విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో ఉత్తమ ఫలితాల సాదనకు ఇప్పటినుండే సూక్ష్మ ప్రణాలికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. స్థానిక కాఫీ హౌస్ లో ఐటిడిఎ ఆధ్వర్యంలో జరిగిన ఎటిడబ్ల్యుఓ లు, ప్రదాపోధ్యాయుల వర్క్ షాప్ లో పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఏడాది పదవ తరగతి ఫలితాలు అసంతృప్తిగా ఉన్నయని, తదుపరి ఏడాదికి ఇప్పటి నుండే పక్కా ప్రణాలికతో విద్యార్థులను సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రతి పాటశాల వారీగా, ఫలితాల్లో వెనుక బాటును గుర్తించి ఆయా సబ్జెక్టుల వారీగా వెనుకబాటుకు కారణాలను విశ్లేషించి ఉత్తమ ఫలితాలు సాధనకు ప్రణాలికలు సిద్ధం చేయాలన్నారు. జూన్ 03 నుండి పదవ తేదీలోగా విద్యార్ధులు బేస్ లైన్ పరీక్షలు నిర్వహించి గ్యాప్ లను గుర్తించాలని, విద్యార్థుల లెర్నింగ్ స్కిల్స్ మెరుగు పరహాలని, ఉపాధ్యాయుల భోధన స్కిల్స్ మెరుగు పర్చుకోవాలని సూచించారు. ముఖ్యంగా విదార్ధి వెనుకబడిన సబ్జెక్టులకు సంబంధించి ఆయా సబ్జెక్ట ఉపాధ్యాయులు ఆయా విద్యార్థులను దత్తత తీసుకోవాలని సూచించారు. తద్వారా ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలన్నారు.ఈ వర్క్ షాప్ లో జేసి, ఐటిడిఎ ఇంచార్జ్ పిఒ డా. అభిషేక్ గౌడ, గిరిజన సంక్షేమ డిడి ఎల్. రజని, డిఇఓ పి. బ్రహ్మాజీ రావు, ఎటిడబ్ల్యుఓ లు, ప్రదానోపాహ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కళాశాల కరస్పాండెంట్‌పై లైంగిక వేధింపుల కేసు

నరసాపురం: కళాశాల అధ్యాపకురాలిపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న బీజీబీఎస్ మహిళాకళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్‌పై సోమవారం కేసు నమోదు చేశామని పట్టణ ఎస్సై సీహెచ్ జయలక్ష్మి తెలిపారు. దీనికి సంబందించి ఎస్సై తెలిపిన సమాచారం మేరకు తనపై శ్రీనివాసరావు లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారని ఒక అధ్యాపకురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని వివరించారు.

భయంతోనే భరించా..దివ్యాంగురాలిననే కనికరం లేదు.. కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ నూలి శ్రీనివాసరావు తనను వేధిస్తున్నారని కళాశాల అధ్యాపకురాలు ఆరోపించారు. ఈ మేరకు సహచర అధ్యాపకులతో కలిసి ఆమె సోమవారం విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. దివ్యాంగురాలిననే కనికరం లేకుండా తరచూ వేధింపులకు పాల్పడుతున్నారని, మాట వినకపోతే ఉద్యోగం నుంచి తొలగిస్తానని భయపెడుతున్నారన్నారు. పరువు, ఉద్యోగం పోతుందనే భయంతోనే ఎవరికీ చెప్పకుండా మౌనంగానే భరించానని ఆమె కన్నీటి పర్యంతమయ్యారు. రెండు పర్యాయాలు ఉద్యోగం నుంచి తొలగించారని, సహచర ఉద్యోగులు, విద్యార్థుల ఆందోళనలతో తిరిగి విధుల్లోకి తీసుకున్నారని తెలిపారు. దీనిపై ఆరోపణలు ఎదుర్కొంటున్న శ్రీనివాసరావు 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు. కళాశాల, తన పరువుకు భంగం కలిగించేందుకే అసత్య ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు.

## కొడుకును కడతేర్చిన తండ్రి

### పుత్రుడి తీరుకు విసిగిపోయి గొంతు కోసిన వైనం

జంగారెడ్డిగూడెం పట్టణం: చెడు వ్యసనాలకు బానిసైన కొడుకును మార్చాలని శతవిధాలా ప్రయత్నించిన తండ్రి అతడి చేష్టలతో విసిగిపోయాడు. ఎంత మొత్తుకున్నా తీరు మార్చుకోకపోవడంతో చివరకు కన్నకొడుకుని అంత మొందించాడు ఆ తండ్రి. ఈ ఘటన జంగారెడ్డిగూడెం మండలంలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. కొయ్యలగూడెం మండలం సీతంపేట గ్రామానికి చెందిన కొప్పుల నాగేశ్వరరావు స్థానికంగా చికెన్ దుకాణం నడుపుతూ జీవిస్తున్నాడు. అతడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. అయితే నాగేశ్వరరావు పెద్దకుమారుడు కొప్పుల పవన్‌కుమార్ (25) చెడు వ్యసనాలకు బానిసై ఖాళీగా తిరుగుతూ.. ఇంట్లో సామగ్రి తదితరాలు అమ్మి వచ్చిన డబ్బుతో జల్సాలు చేస్తున్నాడు. ఈ క్రమంలోనే తల్లిదండ్రులతో పవన్‌కుమార్ తరచూ గొడవపడుతూ..వారిని చంపేస్తానని భయభ్రాంతులకు గురిచేసేవాడు. అయితే విసిగిపోయిన తండ్రి నాగేశ్వరరావు సోమవారం జంగారెడ్డిగూడెం మండలం వీరన్నగూడెం గ్రామ శివారులోని ఓ గుడిసె వద్దకు పవన్‌కుమార్‌ను తీసుకువెళ్లాడు. అక్కడ ఇద్దరూ మద్యం తాగారు. అనంతరం పవన్‌కుమార్ గొంతు కోసి తండ్రి నాగేశ్వరరావు అక్కడి నుంచి పరారయ్యాడు. విషయం తెలుసుకున్న జంగారెడ్డిగూడెం డీఎస్పీ రవిచంద్ర, సీఐ కృష్ణబాబు, ఎస్సై జబీర్‌లు ఘటనా స్థలికి చేరుకుని వివరాలు సేకరించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చేస్తున్నట్లు సీఐ కృష్ణబాబు తెలిపారు.

## అతిధి అధ్యాపకుల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావిస్తా :విష్ణుకుమార్ రాజు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):- ఆంధ్ర విశ్వ కళాపరిషత్తులో పనిచేస్తున్న అతిధి అధ్యాపకులకు అన్ని రకాల సమస్యలను పరిశీలించి అసెంబ్లీలో ప్రస్తావిస్తానని విష్ణుకుమార్ రాజు ఎమ్మెల్యే విశాఖ నార్త్ ఈరోజు తనను కలిసిన అతిధి అధ్యాపకుల సంఘం సభ్యులను ఉద్దేశించి తెలియజేశారు. గత 15 సంవత్సరాలుగా పనిచేస్తున్న అతిధి అధ్యాపకులకు ఫర్ సెమిస్టర్ ఫర్ పేపర్ 45000 ఇస్తున్నారని నెలకి 7500 వస్తున్నాయని ఈ సందర్భంగా ఆయనకు తెలియజేశారు పనికి ఆహార పథకం కన్నా చాలా తక్కువ అమౌంట్ అతిధి అధ్యాపకులకు జీతం ఇస్తున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఆంధ్ర యూనివర్సిటీలో మొత్తంగా 1200 మంది ఆచార్యులు ఉండవలసి ఉన్న ప్రస్తుతం 168 మంది పర్మనెంట్ ఫ్యాకల్టీ మాత్రమే పని లో ఉన్నారు అని తెలిపినారు.మిగతా అంతా కూడా అతిధి అధ్యాపకులు చేత బోధన అంత యూనివర్సిటీ లో కొనసాగిస్తున్నారు .సుమారుగా 400 మంది అతిధి అధ్యాపకుల తో బోధన యూనివెర్సిటీ నడుస్తూ ఉంది. వీరికి సరైనటువంటి వేతనాలు లేకపోవటం కుటుంబం నడపడం కూడా వారికి చాలా కష్టంగా ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. యూనివర్సిటీలో ఉన్నటువంటి ప్రాక్టీస్ ఆఫ్ ప్రొఫెసర్, ఏజెంట్ ప్రొఫెసర్, కాంట్రాక్ట్ ఫ్యాకల్టీ కు నెలకి 80,000 జీతాన్ని ఇస్తున్న వారికి నోటిఫికేషన్ లేదు ఇంటర్వ్యూ లేవు అంతా రూల్స్ కి భిన్నంగా జరిగినటువంటి రిక్రూట్మెంట్ విధానమే. సిక్స్ మాన్ కమిటీతో ఇంటర్వ్యూలు చేసి , వీసీ గారు తో రేటిఫైడ్ చేసినటువంటి పోస్టులు ఆయన అతిధి అద్యోపకులకు తప్పని తిప్పలు. అతిధి అధ్యాపకులకు ఇతర యూనివర్సిటీలో మాదిరిగా నెలవారీ జీతాలు ఇవ్వాలని విష్ణుకుమార్ రాజు ఎమ్మెల్యే గారిని కోరడం జరిగింది. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ, ఆదికవి నన్నయ యూనివర్సిటీ, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం జేఎన్టీయూ కాకినాడ, ఆంధ్రకేశ్వర విశ్వవిద్యాలయం అన్ని యూనివర్సిటీలు అతిథియోధ్యాపకులకు నెలవారి జీతాలు ఇస్తున్నారు అదే రకంగా యూజీసీ నిబంధన ప్రకారం కూడా అత్యధికంగా నెలకు 50,000 వరకు ఇవ్వచ్చని యూజీసీ నిబంధన తెలియజేస్తున్నాయి వీటి ప్రకారం న్యాయం చేయవలసిందిగా ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు గారిని కోరడం జరిగింది.

ఎమ్మెల్యే తీవ్రంగా స్పందించ అసెంబ్లీ లో ప్రస్తావన చేస్తానని తెలియచేసినారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం సురేష్ మీనన్,డా. విక్రమ్, డా. సూరిబాబు, డాక్టర్. దేవానంద్, డాక్టర్. శిరీష్,డా. కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ లాంటి నటుడు దేశంలోనే లేడు

### స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు




నర్సీపట్నం టౌన్, (విశాఖ సమాచారమ్):- ఈనెల 28 న మహానటుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు జన్మదినం నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా ఆయన జయంతిని ఘనంగా జరిపేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పార్టీ నాయకులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.మంగళవారం ఆయన ఒక వీడియోను విడుదల చేశారు.నందమూరి తారక రామారావు మాదిరిగా నటుడు దేశంలో లేరని అన్నారు.ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు సినిమాలు చేసిన మహానుభావుడు ఎన్టీఆర్ అని, ఈతరం వారు ఆయన్ను తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.మూడు పాత్రల్లో దాన వీర శూరకర్ణ ఒకేసారి నటించి అబ్బురపరిచిన మహానటుడు ఎన్టీఆర్ అని అన్నారు.ఆంధ్రప్రదేశ్ నష్టపోతుందనే కారణంతో 1982లో తెలుగుదేశం పార్టీని స్థాపించి,ఎండల్లో తిరిగి ప్రజలను కలసి అఖండ విజయాన్ని సాధించారని,ఆరంభంలో ఆయన పాలనపై విమర్శలు వచ్చినా, ప్రజల హితమే లక్ష్యంగా ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టారని అన్నారు.రాష్ట్రంలోని పేదలందరికీ రూ.2 కిలో బియ్యం పథకాన్ని అమలు చేసిన తొలి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ అని, తండ్రి ఆస్తిలో మహిళలకు సమాన వాటా కల్పించిన మహోన్నత నాయకుడని కొనియాడారు.ఇళ్ల పట్టాలను మహిళల పేరుపై ఇవ్వాలన్న నిర్ణయం తీసుకోవడమే కాక పక్కా ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారన్నారు. యువతకు ప్రాధాన్యత ఇచ్చి, ఉద్యోగాల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించారు. రాజకీయాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించి మార్గదర్శిగా నిలిచారన్నారు . వృద్ధులకు పింఛను పథకం, రైతుల వడ్డీ మాఫీ పథకాలు అమలు చేసి ఆదరించారని, మహిళల కోసం తిరుపతి లో పద్మావతి విశ్వవిద్యాలయాన్ని స్థాపించారన్నారు . 'కూడు – గుడ్డ – నీడ' కల్పించడమే తన పార్టీ నినాదమని అందుకే పార్టీ జెండాయే ఆయన అజెండా అని స్పష్టం చేశారు. కార్మికులు, రైతుల సంక్షేమమే పార్టీ లక్ష్యమని పేర్కొన్నారు.ఈ ఏడాది మహానాడుకు స్పీకర్‌గా పాల్గొనలేని స్థితి ఉందని విచారం వ్యక్తం చేశారు. రాబోయే తరం తెలుగుదేశం పార్టీని మరింత బలంగా కొనసాగించాల్సిన అవసరం ఉందని స్పీకర్ అయ్యన్నపాత్రుడు స్పష్టం చేశారు.

## ప్రతి రోజు యోగా చేద్దాం.. ఆరోగ్యంగా జీవిద్దాం : కలెక్టర్ విజయ క్రిష్ణన్



అనకాపల్లి/పరవాడ, (విశాఖ సమాచారమ్ బ్యూరో):- ప్రతి ఒక్కరూ యోగాను దినచర్యగా చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ కోరారు. జూన్ 21 న 11 వ అంతర్జాతీయ దినోత్సవం యోగాంధ్ర -2025 కార్యక్రమంలో భాగంగా మంగళవారం పెందుర్తి నియోజకవర్గం పరవాడ మండలం పర్యాటక ప్రాంతమైన ముత్యాలమ్మ పాలెం తీరం వద్ద ఉదయం 6.45 గంటల నుండి 8.30 గంటల వరకు టూరిజం డెస్టినేషన్ కింద వెయ్యి మంది యోగా అబ్యాసకులతో యోగాసనాల కార్యక్రమన్ని నిర్వహించారు. శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబుతో కలిసి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ పాల్గొని యోగా ఆసనాలు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. ఇప్పటికే జిల్లాలో 25 మంది యోగా గురువులతో 100 మంది మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ 100 మంది మాస్టర్ ట్రైనర్లు తో ఈ రోజు 4500 మంది సచివాలయం సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని. ఆ సచివాలయం సిబ్బంది ప్రతి గ్రామానికి వెళ్లి రోజు కు 50 మందికి చొప్పున 5 రోజులు క్రమం తప్పకుండ రోజుకు ఒక యోగసనం వేసేలా అబ్యాసకులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండ అధికారులు సమన్వయం చేసుకొని జిల్లాలో యోగాంధ్ర -2025 కార్యక్రమన్ని విజయవంతం చెయ్యాలని తెలిపారు.శాసన సభ్యులు పంచకర్ల రమేష్ బాబు మాట్లాడుతూ ఎంతో ప్రసిద్ధి చెందిన ముత్యాలమ్మ పాలెం బీచ్ లో ఈ కార్యక్రమన్ని నిర్వహించినందుకు కలెక్టర్ గారికి అభినందనలు. జూన్ 21 న అంతర్జాతీయ యోగా దినోత్సవం మన విశాఖపట్నం లో జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రతి రోజు ఉదయం ఒక గంట యోగా చేయడం వల్ల మానసిక ఒత్తిడి నుండి ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. ఇప్పుడున్న బిజీ షెడ్యూల్ లో ప్రతీ ఒక్కరు తమ ఆరోగ్యంపై దృష్టి పెట్టడం లేదన్నారు. అందువల్ల చిన్న వయసులోనే మధుమేహం, దృష్టి లోపం వస్తున్నాయని, దీని వల్ల మన శరీరంలో వ్యాధి నిరోధక శక్తి తగ్గిపోతోందని పేర్కొన్నారు. ప్రతీ ఒక్కరూ యోగా చేయడం వల్ల రోజంతా ఎంతో ఉత్సాహంగా ఉంటారని, అలసట ఉండబోదని ఉద్బోదించారు.ఈ కార్యక్రమం లో జిల్లా ఆయుష్ అధికారి డాక్టర్ కె లావణ్య, జిల్లా పర్యాటక శాఖ అధికారి కె మనోరమ, నియోజకవర్గ ప్రత్యేక అధికారి అనిత, మండల ప్రత్యేక అధికారి సోరోజినీ, సర్పంచ్ సుజాత, ఎంపీడీఓ బి రమేష్ నాయుడు, తహసీల్దార్ అంబేద్కర్, పరవాడ, సబ్బవరం, పెందుర్తి మండలాలకు చెందిన అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, పరిసర గ్రామాలకు చెందిన ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ వాహనాల ఛార్జింగ్ స్టేషన్ల ప్రారంభం




విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):- విశాఖపట్నం పోర్ట్ అథారిటీ (వీపీఏ) చైర్‌పర్సన్ డాక్టర్ ఎం. అంగముత్తు, ఐఏఎస్, మే 27, 2025న అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ బిల్డింగ్ (ఎఓబి)లో ఎలక్ట్రిక్ వెహికల్ (ఇవి) ఛార్జింగ్ స్టేషన్‌ను ప్రారంభించారు, ఇది పోర్ట్ ప్రాంగణంలో స్థిరమైన రవాణా మౌలిక సదుపాయాల వైపు ఒక ముఖ్యమైన అడుగును సూచిస్తుంది.

కొత్తగా ఏర్పాటు చేసిన సౌకర్యాలలో రెండు డిసి ఇవి ఫాస్ట్ ఛార్జింగ్ స్టేషన్లు మరియు 7 నుండి 22 KW సామర్థ్యం గల రెండు AC ఛార్జింగ్ స్టేషన్లు ఉన్నాయి. ఇవి ఆరు ఎలక్ట్రిక్ వాహనాలకు ఏకకాలంలో ఛార్జింగ్‌ను అనుమతిస్తాయి, ఇది పోర్ట్ యొక్క పచ్చదనం మరియు పరిశుభ్రమైన వాతావరణం యొక్క దృష్టికి దోహదం చేస్తుంది.

ఎలక్ట్రిక్ వాహనాలకు వేగవంతమైన ఛార్జింగ్ పరిష్కారాలను అందించడం ద్వారా హరిత్‌సాగర్ మార్గదర్శకాలకు అనుగుణంగా ఎంఓపిఎస్‌డబ్ల్యు నిర్దేశించిన లక్ష్యాలను ఇవి ఛార్జింగ్ మౌలిక సదుపాయాలకు వీపీఏ నిబద్ధత చేరుకుంటుంది.

ఈ అభివృద్ధి భారతదేశం యొక్క గ్రీన్ ఎనర్జీ లక్ష్యాలు మరియు సముద్ర రంగంలో డీకార్బనైజేషన్ ప్రయత్నాలకు మద్దతు ఇవ్వడంలో వీపీఏ యొక్క చురుకైన విధానాన్ని ప్రతిబింబిస్తుంది.

డాక్టర్ అంగముత్తు క్లీన్ టెక్నాలజీలను స్వీకరించడం యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు మరియు అన్ని కార్యాచరణ రంగాలలో పర్యావరణ అనుకూల పద్ధతులను ప్రోత్సహించడానికి వీపీఏ యొక్క అంకితభావాన్ని పునరుద్ఘాటించారు.

వీపీఏ కార్యదర్శి టి. వేణు గోపాల్ ప్రెస్ మరియు మీడియాకు సమాచారాన్ని విడుదల చేశారు.

## పండుగలో మద్యం సేవిస్తే రూ. లక్ష జరిమానా

### గ్రామ పెద్దలు నిర్ణయం



చోడవరం, (విశాఖ సమాచారమ్):- మండలం లో స్థానిక అన్నవరం గ్రామంలో మే 28, 29 జరుగు పండగ కార్యక్రమంలో ఎటువంటి అవాంఛనీయ కార్యక్రమాలు గొడవలు జరగకుండా ఉండడానికి ఆ ఊరికి సంబంధించిన వ్యక్తులు పండగ రెండు రోజులు ఎటువంటి మద్యం తాగకుండా ఉండే విధంగా ఊరు పెద్దలు నిర్ణయం తీసుకోని అందరికీ ఆదర్శంగా నిలబడ్డారు. ఈ కట్టుబాటును అతిక్రమించి మద్యం సేవిస్తే లక్ష రూపాయల జరిమానా తో పాటు పోలీసులకు అప్పగిస్తామని తెలియజేశారు. పండగ అంటే కేవలం మద్యం తాగి విశ్రంకులంగా విచ్చలవిడిగా గొడవలు పడటం కాదని మన సంస్కృతి సాంప్రదాయాలను పాటిస్తూ మన బంధుమిత్రులతో సంతోషంగా గడపడమే నిజమైన పండుగని అటువంటి పండుగని మద్యం మత్తులో నాశనం చేసుకొని చేదు జ్ఞాపకంగా ఉండకుండా మధుర జ్ఞాపకంగా చేసుకోవడానికి ఈ నిర్ణయం తీసుకున్నామని గ్రామ పెద్దలు తెలియజేశారు . అన్నవరం గ్రామ పెద్దలు తీసుకున్న ఈ నిర్ణయం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## అక్రమ ఇసుక క్వారీలు అక్రమ మైనింగ్ ని అరికట్టాలి

### జనసేన పార్టీ ఇన్చార్జి పీవీఎస్ఎన్ రాజు




చోడవరం, (విశాఖ సమాచారమ్):- మంగళవారం మండలం లోని చోడవరం ఎమ్మార్వో ని జనసేన పార్టీ ఇన్చార్జి పీవీఎస్ఎన్ రాజు కలిసారు.ఈ సందర్భంగా చోడవరం మండలంలో అక్రమ ఇసుక క్వారీలు అక్రమ మైనింగ్ ని అరికట్టాలని వినతి పత్రం అందచేశారు.

## రాంకీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి : సీఐటీయు

పరవాడ, (విశాఖ సమాచారమ్):- విశాఖ ఫార్మాసిటీ లిమిటెడ్ రాంకీ యాజమాన్యం విడుదల చేస్తున్న కాలుష్యం పై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు . రాంకీ యాజమాన్యం విడుదల చేస్తున్న కాలుష్యం వలన ప్రజల తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఇటీవల కాలంలో ముల్లోడు గెడ్డ లో రాంకీ యాజమాన్యం రసాయనిక వ్యర్థ జలాలను విడిచి పెట్టడం వల్ల తీవ్రమైన దుర్గంధం వెదజల్లబడుతుంది. భూగర్భ జలాలు నాశనం అవుతున్నాయి. ప్రజల ఆరోగ్యాలతో చలగాటమాడుతున్న రాంకీపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని గని శెట్టి కోరారు. నాణ్యమైన పైప్ లైన్ లేకపోవడంతో మాన్యువల్ నుండి పొంగిపొర్లిన వ్యర్థ రసాయన వలన ఫార్మా పరిశ్రమలు చుట్టూ తీవ్రమైనటువంటి వ్యర్థ జలాలు కాలవల్లోకి పొంగిపొర్లుతున్నాయి సమీపంలో ఉన్న కాలంలో చెరువుల్లోకి ఈ వ్యర్థ జలాలు వస్తున్నాయి. తిక్కవానిపాలెం సముద్రంలో కూడా శుద్ధి చేసిన జలాలు విడుదల చేయకుండా వ్యర్థ రసానికి జలాలను విడుదల చేయడం పైప్ లైన్ పగిలిపోవడం వంటి ఘటనలపై రాష్ట్ర ప్రభుత్వం పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు, రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్, వ్యవసాయ శాఖ, మత్స్య శాఖ అధికారులు ఈ కాలుష్యంపై పకడ్బందీగా నిగా పెట్టి చర్యలు తీసుకోవాలని గని శెట్టి డిమాండ్ చేశారు ప్రజా పోరాటం తప్పదని రాష్ట్ర ప్రభుత్వానికి యాజమాన్యానికి ఆయన హెచ్చరించారు.

2nd pages.qxd 5/27/2025 8:06 PM Page 7



# కన్జర్వేటివ్ రక్షిత ప్రాంతంగా కొండకర్ల ఆవ

## జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ బ్యూరో):-** కొండకర్ల ఆవను వైల్డ్ లైఫ్ ప్రొటెక్షన్ యాక్ట్ 1972 క్రింద కన్జర్వేటివ్ రిజర్వ్ గా ప్రకటించడానికి ప్రభుత్వం నిర్ణయించిందని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తెలిపారు. ఈ అంశంపై మంగళవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో అటవీ,పంచాయితీ, ఇరిగేషన్, ఫిషరీస్, టూరిజం శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొండకర్ల ఆవ సర్వే చేసి సరిహద్దులు నిర్ణయించాలని,ఆవ గట్లు పటిష్టం చేయాలని చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. మురుగునీరు ఆవలో కలవకుండా చర్యలు చేపట్టాలని, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు చెత్తను ఆవలో వేయకుండా నియంత్రించాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు.

రిసార్ట్స్ నిర్మాణం, రీక్రియేషన్, బోటింగ్ వంటి పర్యాటక అభివృద్ధి కార్యక్రమాలపై ప్రణాళిక సిద్ధం చేయాలని, ప్రభుత్వ మరియు టూరిజం భూమి ఎంత ఉందనేది నిర్ణయించాలని టూరిజం అధికారులను ఆదేశించారు. జెట్టి నిర్మాణానికి చర్యలు చేపట్టాలని మత్స్యకారులకు ఫిషింగ్ మరియు టూరిజం ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించాలని అందుకు తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని మత్స్య శాఖ అధికారులకు తెలిపారు.

భవిష్యత్తు అభివృద్ధి ప్రణాళికల ద్వారా కొండకర్ల ఆవకు ఇబ్బంది లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అటవీ శాఖ అధికారులకు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి శిరీష రాణి, ఇన్చార్జి టూరిజం అధికారి ఎస్. డి.సి కె.మనోరమ, జిల్లా మత్స్య శాఖ అధికారి ప్రసాద్, అటవీ శాఖ అధికారులు ఎం సామ్యూల్, జి. లక్ష్మణ్, సునీల్ కుమార్, జ్యోతిర్మయి, ఇరిగేషన్ అధికారులు వి. బాల, సూర్యం, సాయి, ప్రశాంతి పాల్గొన్నారు.

# ఎన్టీఆర్‌కు భారతరత్న పురస్కారం ప్రకటించాలి

## కర్ణాటక టీడీపీ నేత రావి మోహన్ చౌదరి విజ్ఞప్తి



**బెంగుళూరు, (విశాఖ సమాచారమ్):-** ప్రముఖ నటులు, తెలుగుదేశం పార్టీ స్థాపించిన తొమ్మిది నెలలకే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టి రికార్డ్ నెల్కొల్పిన పద్మశ్రీ, డా. నందమూరి తారక రామారావు 102 జన్మ దినోత్సవం జరుపుకొంటున్న సందర్భంగా, అయన నెలకొల్పిన తెలుగుదేశం పార్టీ 34 వ మహానాడు జరుపుకుంటున్న నేడు, అయన 75 ఏళ్ళ నటజీవితం పూర్తి అయిన రోజు కూడా అయినందున (బుధవారం ) ఆయనకు కేంద్రప్రభుత్వం భారతరత్న పురస్కారం ప్రకటించి గౌరవించాలని కర్ణాటక తెలుగుదేశం పార్టీ కోఆర్డినేటర్ రావి మోహన్ చౌదరి కేంద్రప్రభుత్వానికి ఒకప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

ఉభయ తెలుగురాష్ట్రాలలోని తెలుగువారు "అన్నగారు" అని అభిమానంతో పిలుచుకొనే ఎన్.టి.రామారావు, తెలుగు, తమిళం, హిందీ, గుజరాతీ భాషలలో కలిపి దాదాపు 303 చిత్రాల లో నటించారు. పలు చిత్రాలను నిర్మించి, మరెన్నో చిత్రాలకు దర్శకత్వం కూడా వహించాడు. అనేక పౌరాణిక, జానపద, సాంఘిక చిత్రాలలో వైవిధ్యభరితమైన పాత్రలెన్నో పోషించి మెప్పించిన అయన రాముడు, కృష్ణుడు వంటి పౌరాణిక పాత్రలలో నటించి తెలుగు వారి హృదయాలలో శాశ్వతంగా, ఆరాధ్య దైవంగా నిలచిపోయారు.

తెలుగుజాతికీ, తెలుగుభాషకూ దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన వ్యక్తి ఎన్టీ రామారావు స్త్రీలకు ఆస్తిలో వాటా ఉండాలని హక్కు చట్టం తెచ్చిన ఘనత తో పాటు,పేద,బలహీన వర్గాలకు లక్షలాదిగా ఇళ్ళు కట్టించిన గొప్ప పేదల నాయకుడు గా ప్రసిద్ధి చెందారు.

రెండు రూపాయలకే కిలో బియ్యం వాగ్దానం చేసి,ఆనాడు ప్రభుత్వంలో ఎన్నో ఆర్థిక ఇబ్బందులున్నా సరే బియ్యం ఇచ్చి తన వాగ్దానాన్ని నిలబెట్టుకున్న మహానేత.

తెలుగుగంగ ప్రాజెక్టుకి పట్టుబట్టి రాయలసీమ సాగునీటి అంశాన్ని చేర్చిన ఘనత కూడా అయనదే.

దేశంలో ప్రధాన ప్రతిపక్షాలను ఒకతాటిపైకి తెచ్చి ఐక్యం చేశారు.

రాజకీయాల్లోకి కొత్తవారిని, ఉన్నత విద్యాభ్యాసం చేసిన మేధావులను రాజకీయాలకు పరిచయం చేసి, ఒంటిచేత్తో వారిని గెలిపించిన ప్రజానాయకుడు కూడా.

ఇంకా అనేక విప్లవత్మక ప్రజా సంక్షేమ పథకాలు తెచ్చిన ఆయనను ఇప్పటికైనా కేంద్రప్రభుత్వం గుర్తించి నేడు అయన 102 వ జన్మదినోత్సవం తోపాటు తెలుగుదేశం పార్టీ మహానాడు జరుపుకుంటున్న సందర్భంగా రామారావు గారికి భారతరత్న పురస్కారం ప్రకటించాలని కర్ణాటక లోని తెలుగు ప్రజలు కూడా కోరుతున్నట్లు రావి మోహన్ చౌదరి కోరారు.

# డ్వాక్రా సంఘాలకు సాంకేతిక ముడి



**ఆచంట, :** భవిష్యత్తులో డ్వాక్రా మహిళల కార్యకలాపాలన్ని సాంకేతికతతో ముడిపడనున్నాయి. ఈ క్రమంలో జిల్లాలోని డ్వాక్రా బృందాల సభ్యులందరూ సూక్ష్మరుణ అవసరాలకు సంబంధించి, గ్రామీణ పేదరిక నిర్మూలన సొసైటీ(సెర్ప్) వెబ్‌సైట్ లో పూర్తి వివరాలు నమోదు చేయించు కోవాల్సి ఉంది. దరఖాస్తు సమయంలో దళారుల ప్రమేయాన్ని నివారించడానికి డిగ్రీ, ఆపై చదివిన మహిళలను డిజిటల్ లక్ష్మిలుగా నియమించేందుకు ప్రభుత్వం యోచిస్తోంది. ఆలోచన కూడా చేస్తోంది.

**జిల్లాలో ఇలా..**

మొత్తం 27 వేల మహిళా సంఘాలు ఉన్నాయి. 2.70 లక్షల సభ్యులు ఉండగా, ఇప్పటి వరకు 19,500 మంది డేటా నమోదు చేయించుకున్నారు. ఈ నెలా ఖరుకు ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంది. గడువు లోపు ఇది సాధ్యమయ్యేలా లేదు. క్షేత్ర స్థాయిలో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రతి సభ్యురాలికి డిజిటల్ వేలిముద్ర, ముఖం, కళ్లు వంటి ఫొటోలు, గ్రూప్ సమావేశమయ్యే ప్రదేశం జియో ట్యాగింగ్ వంటివి నమోదు చేయాలి. జిల్లాలో అనేక మంది మహిళలు ఉపాధి ఇతర అవసరాల కోసం దూర ప్రాంతాల్లో ఉంటున్నారు. కొందరు గల్ఫ్ దేశాల్లో ఉన్నారు. గ్రామాల్లో క్షేత్ర స్థాయి సిబ్బంది వద్ద వేలి ముద్రలు తీసుకోవడానికి ఫింగర్ ప్రింట్ స్కానర్లు పూర్తిస్థాయిలో లేవు. జిల్లాలో అనేక గ్రామాల్లో నెట్‌వర్క్ సమస్య వల్ల డేటా నమోదుకు గంటల సమయం పడుతోందని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై డీఆర్డీఏ పీడీ వేణుగోపాల్‌ను సంప్రదించగా సచివాలయాల్లో పింఛన్ల పంపిణీకి సంబంధించిన డివైజ్‌లు వినియోగించుకునే వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు. నిరంతర ప్రక్రియగా డేటా నమోదు గడువు పెంచే అవకాశం ఉందని చెప్పారు.

# మీజిల్స్ అండ్ రూబెల్ల వ్యాక్సినేషన్ స్పెషల్ డ్రైవ్



**రావికమతం, (విశాఖ సమాచారమ్):-** ఈనెల 26 నుంచి మీజిల్స్ అండ్ రూబెల్ల వ్యాక్సినేషన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం రావికమతం పిహెచ్సి పరిధిలో ఈనెల 31 వ తారీకు వరకు నిర్వహిస్తున్నామని ఆసుపత్రి వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా వాక్సినేషన్ స్పెషల్ డ్రైవ్ వెరిఫికేషన్ నిమిత్తం డాక్టర్ కె చంద్రశేఖర్ దేవ్ జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి ఎస్ రామచంద్రరావు ఎస్.ఓ మరియు పి .రాముడు రావికమతం పి హెచ్ సి ని విజిట్ చేసి రావికమతంలో జరుగుతున్న వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. అలాగే ఏఎన్ఎం అందరికీ వాక్సినేషన్ యువన్ పోర్టల్లో చేయడం ఈవెన్ పోర్టల్ లో నమోదు చేయుట గురించి వివరిం చారు ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్ శ్రీనివాస్ డాక్టర్ డి పుష్పలత సిహెచ్ఓ కె.హేమ సుందరావు హెచ్ ఎస్ కే.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

విశాఖ సమాచారమ్‌లో
క్లాసిఫైడ్స్ ప్రకటనల కొరకు
సంప్రదించవలసిన
ఫోన్ నెం. 95535 74250

# మత్స్యకారులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న వంశీకృష్ణ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** విశాఖ దక్షిణ నియోజకవర్గంలోని మత్స్యకారులతో కలిసి ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ గారు విశాఖపట్నం పోర్టు చైర్పర్సన్ ను కలిశారు. ఫిష్షింగ్ హార్బర్లో సమస్యలపై మత్స్యకారులను నేరుగా పోర్టు చైర్మన్ తో సమావేశ పరుస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. తాను ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ 27-05-2025న మత్స్యకార సంఘాల నాయకులతో కలిసి పోర్టు చైర్మన్ ను కలిశారు.

ఈ సందర్భంగా ఫిషింగ్ హార్బర్లో మత్స్యకారులు ఎదుర్కొంటున్న పలు ప్రధాన సమస్యలను పోర్టు చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. వీటిల్లో ప్రధానంగా కోవిడ్ టైంలో మత్స్యకారులు పోర్టుకు కట్టాల్సిన పన్నులను చెల్లించలేదు. దీంతో కోవిడ్ సమయంలో చెల్లించాల్సిన ఈ బకాయిలను రద్దు చేయాలని ప్రధానంగా కోరారు. దీనితో పాటుగా పడవలను వార్ఫ్ పై ఉంచేందుకు అవసరమైన క్రేన్లను పోర్టు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఎమ్మెల్యేతో పాటు ఏపీ మేకనైజ్ డ్ ఫిషింగ్ బోట్ ఆపరేటర్ అసోసియేషన్, డాల్ఫిన్ అసోసియేషన్ ప్రతినిధులు పోర్టు చైర్మన్ తో జరిగిన సమావేశంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే సమక్షంలో మత్స్యకారులు అడిగిన సమస్యలను పరిష్కరిస్తామని పోర్టు చైర్మన్ హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా ఎంఎల్ఏ వంశీకృష్ణ శ్రీనివాస మాట్లాడుతూ తాను మత్స్యకారులకు హామీ ఇచ్చిన విధంగా సమస్యల పరిష్కారం కోసం మత్స్యకార నాయకులను నేరుగా పోర్టు చైర్మన్ తో సమావేశపరిచానని వెల్లడించారు. గతంలో ఏ ఎమ్మెల్యే కూడా చైర్మన్ తో మత్స్యకారుల సమావేశాన్ని ఏర్పాటు చేయలేదని ఆయన గుర్తుచేశారు. సమస్యల పరిష్కారానికి చైర్పర్సన్ సానుకూలంగా స్పందించారని త్వరలోనే మత్స్యకారుల డిమాండ్ మేరకు సమస్యలు పరిష్కారం అవుతాయని ఎమ్మెల్యే వెల్లడించారు. మరోవైపు ఎస్ఎల్ కాలువ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని.... ఎమ్మెల్యే చైర్పర్సన్ దృష్టికి తీసుకువచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు పలువురు మత్స్యకార నాయకులు , దక్షిణ నియోజకవర్గానికి సంబంధించిన కూటమి నేతలు, ఫిషింగ్ హార్బర్ పెద్దలు అప్పారావు, లక్ష్మణ రావు, వీర్రాజు, నరసింహ రావు, బాలాజీ, ధన రాజు, చిన్న, దాసు, కామేశ్వర రావు గారు తోపాటు ఫిషేరేష్ జే డి లక్ష్మణరావు, ఎఫ్ డి ఆషా జ్యోతి, జీవీఎంసీ డి ఈ వేంకటేశ్వర రావు హాజరయ్యారు.

# స్నేహితులను చిదిమేసిన ప్రమాదం

**అచ్యుతాపురం:** వీరి స్నేహాన్ని చూసి విధికి కన్నుకుట్టింది. అందొచ్చిన కొడుకులను చూసి తల్లిదండ్రులు పడిన ఆనందాన్ని ఆవిరి చేసింది. రోడ్డు ప్రమాద రూపంలో స్నేహితులను చిదిమేసింది. ఆదుకునే వారే అందని తీరాలకు చేరి ఆ కుటుంబాలను శోక సంద్రంలో నెట్టారు. అచ్యుతాపురం పోలీసులు అందించిన వివరాల ప్రకారం.. అచ్యుతాపురం మండలంలోని పెదపాడుకు చెందిన రాయి గణేష్ (25), జనపరెడ్డి సంజీవ్ (21) బాల్యం నుంచి స్నేహితులు. వీరి తల్లిదండ్రులు వ్యవసాయ కూలీలు. ఒక్కగానొక్క కుమారులను అల్లారుముద్దుగా పెంచారు. రాయి గణేష్ అచ్యుతాపురం సెజ్‌లోని టైర్ల తయారీ పరిశ్రమలోనూ, సంజీవ్ మరో ప్రైవేటు కంపెనీలో పనిచేస్తూ కుటుంబాలకు అండగా ఉన్నారు.

కుమారులు అందొచ్చారని ఆ కుటుంబాలు సంతోషపడుతున్న సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదం వీరిద్దరినీ బలితీసుకుంది. సొంత గ్రామమైన పెదపాడుకు ద్విచక్రవాహనంపై వస్తున్న వీరిని పెదపాడులో ట్రాక్టర్ ఢీకొంది. ఈ ప్రమాదంలో వీరు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు, స్నేహితులు వెంటనే అనకాపల్లి ఆసుపత్రికి తరలించినా ప్రయోజనం లేకపోయింది. రాయి గణేష్ తల్లిదండ్రులు చిలుకునాయుడు, లక్ష్మి వ్యవసాయ పనులు చేస్తూ జీవిస్తున్నారు. వీరికి గణేష్‌తోపాటు దుస్తుల కంపెనీలో పనిచేస్తున్న కుమార్తె పూజిత ఉన్నారు. జనపరెడ్డి సంజీవ్ తల్లిదండ్రులు సత్యారావు, వరలక్ష్మి గ్రామంలోనే వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవిస్తున్నారు. వీరికి సంజీవ్ ఒక్కడే సంతానం.

వృద్ధాప్యంలో ఆదుకునే కుమారుడు అందనంత దూరాలకు వెళ్లిపోవడంతో ఎవరి కోసం బతకాలంటూ పెడుతున్న రోదనలు చూపరులను కన్నీరుపెట్టించాయి. వీరి మృతితో పెదపాడులో విషాదం నెలకొంది. శిరస్త్రాణం ధరించి ఉంటే గాయాలతో ఇద్దరూ బయటపడేవారని, తలకు బలమైన గాయాలు కావడంతోనే మృతిచెందారని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.

# సురక్షిత విధానంలో మగ్గబెట్టిన మామిడిపండ్లను మాత్రమే విక్రయించాలి

## ఇన్చార్జి జాయింట్ కలెక్టర్ మరియు జిల్లా రెవెన్యూ అధికారి వై.సత్యనారాయణ రావు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ బ్యూరో):** సురక్షిత విధానంలో మగ్గబెట్టిన మామిడిపండ్లను మాత్రమే విక్రయించేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఇంచార్జ్ జాయింటు కలెక్టరు మరియు జిల్లా రెవెన్యూ అధికారి వై.సత్యనారాయణ రావు అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్ లో నిర్వహించిన సమీక్షలో ఉద్యానశాఖ అధికారులు పండ్లను మగ్గబెట్టే సురక్షిత విధానాలపై రైతులకు, వ్యాపారులకు తెలియజేయాలని ముఖ్యంగా మామిడి పండ్ల సీజనులో మానవులకు హానికలిగించే కాల్షియమ్ కార్బైడ్ ఉపయోగించి పండ్లు మగ్గబెట్టెవిధానాన్ని పూర్తిగా అరికట్టాలని తెలిపారు. అందుకుగాను రైతులకు, అవగాహన కల్పించాలని, వ్యాపారులకు కార్బైడ్ వినియోగిస్తే తీసుకొనే చర్యలను గూర్చి తెలియజేయాలని తెలిపారు. ఆహార భద్రతా శాఖ సిబ్బంది ఇప్పటివరకు 26 శాంపిల్స్ సేకరించారని, ఆహార ప్రయోగశాల నివేదికలు అందిన తర్వాత కార్బైడ్ వాడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలియజేయాసారు. జిల్లా పంచాయతీ శాఖ, మునిసిపల్ సిబ్బంది చిన్న వ్యాపారులకు కార్బైడ్ వినియోగం వలన కలిగే అనర్ధాలను తెలియజేయాలని, రవాణాశాఖ సిబ్బంది మామిడి పండ్ల రవాణా వాహనాలను తనిఖీచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ సేఫ్టీ, మార్కెటింగ్, మున్సిపాలిటీ, మెడికల్ మరియు హెల్త్, పంచాయతీ, హార్టికల్చర్ మరియు ట్రాన్స్పోర్ట్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆహార నిద్ర

నిద్రలేమి రకరకాల జబ్బులకు దారితీస్తుంది. అందువల్ల కంటి నిండా నిద్ర పట్టేలా చూసుకోవటం తప్పనిసరి. మరి మంచి నిద్ర కావాలంటే? ఆహార అలవాట్లను మార్చుకొని చూడండి. అవును, మన ఆహార అలవాట్లు.. తినే తిండిలోని పోషకాలు, కొవ్వులు, చక్కెర, పీచు వంటివన్నీ నిద్ర తీరుతెన్నుల్లో పాలు పంచుకుంటాయి మరి.

కొందరు పడుకోగానే వెంటనే నిద్రలోకి జారుకుంటారు. కొందరికి ఎంత ప్రయత్నించినా ఒక పట్టాన నిద్ర పట్టదు. కొందరు చిన్న అలికిడికే మేల్కొంటే మరికొందరు పెద్ద చప్పుళ్లయినా గాఢంగా నిద్రపోతుంటారు. నిద్ర విషయంలో రకరకాల అంశాలు పాలు పంచుకుంటాయి. వీటిల్లో ఆహార అలవాట్లూ ఒకటి. పడుకునే ముందు కడుపు నిండా తినటం వంటివి నిద్రకు భంగం కలిగిస్తే.. అరటిపండు తింటే కమ్మటి నిద్రకు దోహదం చేస్తుంది. అలాంటి కొన్ని జాగ్రత్తలు ఇవిగో..

**సాయంత్రం వేళ కెఫీన్‌కు దూరం**

మగతను వదిలించుకోవటానికో, ఉత్సాహంగా ఉండటానికో చాలామంది కాఫీ, టీ తాగేస్తూనే ఉంటారు. కానీ, వీటిల్లోని కెఫీన్ నిద్ర మీద ప్రభావం చూపుతుందనే విషయం మీకు తెలుసా? అడినోసిన్ అనే రసాయనాన్ని అడ్డుకోవటం ద్వారా కెఫీన్ అప్రమత్తంగా ఉండేలా చూస్తుంది. అసలు విషయం ఏంటంటే పగటిపూట ఒంట్లో పేరుకుపోయే అడినోసిన్ రాత్రిపూట నిద్ర వచ్చేలా చేస్తుంది. కెఫీన్ దీన్ని అడ్డుకోవటం వల్ల రాత్రి నిద్ర పట్టటం కష్టమవుతుంది. కెఫీన్ ప్రభావం సుమారు ఆరు గంటల వరకూ ఉంటుంది. అంటే సాయంత్రం 5 గంటలకు కాఫీ, టీ తాగితే దాని ప్రభావం రాత్రి 11 గంటల వరకు ఉంటుందన్నమాట. ఇది రాత్రి నిద్ర తగ్గేలా చేస్తుంది. పడుకోవటానికి ఆరు గంటల ముందు 400 మి.గ్రా. కెఫీన్ తీసుకున్నవారిలో మొత్తంగా గంట నిద్ర తగ్గుతున్నట్టు అధ్యయనాలు చెబుతున్నాయి.

కాబట్టి నిద్ర పట్టక సతమతమయ్యేవారు సాయంత్రం వేళల్లో కెఫీన్‌తో కూడిన టీ, కాఫీ, కూల్‌డ్రింకుల వంటివి తాగకపోవటం మంచిది.

**ట్రిప్టోఫాన్ వరం**



కంటి నిండా నిద్ర పట్టటానికి ట్రిప్టోఫాన్ బాగా ఉపయోగపడుతుంది. ఇదొక అమైనో ఆమ్లం. ఆహారం నుంచి లభించే ఇది మెదడులో సెరటోనిన్, మెలటోనిన్‌గా మారుతుంది. ఈ రసాయనాలు నిద్రలో కీలక పాత్ర పోషిస్తాయి. త్వరగా నిద్ర పట్టడానికే కాకుండా రాత్రంతా గాఢంగా నిద్రపోవటానికీ మెలటోనిన్ తోడ్పడుతుంది. మనకు ఆనందం, సంతోషం కలగటానికి దోహదం చేసే సెరటోనిన్ నిద్ర-మెలకువల తీరునూ నియంత్రిస్తుంది.

అరటిపండు, బాదం, జీడిపప్పు, పిస్తా, బార్లీ, దంపుడు బియ్యం, చియా గింజలు, పప్పులు, గుమ్మడి విత్తనాలు, సాల్మన్ చేపలు, టోఫు, అక్రోట్లు, పాలు, పెరుగు, గుడ్డు తెల్లసొన వంటి వాటి నుంచి ట్రిప్టోఫాన్ దండిగా లభిస్తుంది. అలాగని ఇవి వెంటనే నిద్ర ముంచుకొచ్చేలా చేస్తాయని కాదు. వీటిని ఆహారంలో ఒక భాగం చేసుకుంటే క్రమంగా మంచి ఫలితం కనిపిస్తుందన్న మాట.

**పండ్లు, కూరగాయల మేలు**

నిద్ర బాగా పట్టేలా చూసుకునే మార్గాల్లో ఒకటి పండ్లు, కూరగాయలు మరింత ఎక్కువగా తినటం. వీటిల్లో సెరటోనిన్, మెలటోనిన్‌తో పాటు మెగ్నీషియం, విటమిన్ బి6, ఫోలేట్ వంటి సూక్ష్మ పోషకాలూ దండిగా ఉంటాయి. ఇవన్నీ నిద్ర బాగా పట్టటానికి తోడ్పడేవే. వీటితో పీచు కూడా దండిగా లభిస్తుంది. అధిక పీచుతో కూడిన ఆహారం తీసుకునేవారు మరింత గాఢంగా నిద్ర పోతున్నట్టూ పరిశోధనలు చెబుతున్నాయి. బాగా శుద్ధి చేసిన పిండి పదార్థాలు, చక్కెరలు తీసుకున్న స్త్రీలు నిద్రలేమి సమస్యతో బాధపడుతున్నట్టు వెల్లడైంది. అందువల్ల ఆహార ఉత్పత్తులు, తీపి పదార్థాలు, పానీయాలకు బదులు ఇలాంటి సహజ పదార్థాలు తీసుకోవటం మంచిది.

అరటిపండ్లు, చెర్రీ, అనాస, పాలకూర, టమోటాల్లో పీచు, సంక్లిష్ట పిండి పదార్థాలు, సెరటోనిన్, మెలటోనిన్, మెగ్నీషియం, విటమిన్ బి6 వంటివి దండిగా ఉంటాయి.

**నిద్రకు ముందు మద్యం వద్దు**

కొంతమంది రాత్రిపూట మద్యం తాగితే మంచి నిద్ర పడుతుందని భావిస్తుంటారు. కానీ, దీంతో ముంచుకొచ్చే మత్తు తాత్కాలికమే. మద్యం మొదట్లో మత్తును కలిగించినా ఆ తర్వాత నిద్రకు ఆటంకం కలిగిస్తుంది. మధ్యలో మెలకువ వచ్చేలా చేస్తుంది. ఇలా గాఢ నిద్రకు భంగం కలిగిస్తుంది.

ఒకవేళ అంతగా అలవాటుంటే పడుకోవటానికి ముందు తాగకుండా చూసుకోవాలి. పడుకునే వేళకు శరీరంలోంచి దీని ప్రభావం తొలగిపోయేంత సమయం ఇవ్వాలి. మద్యంతో నిద్ర దెబ్బతింటున్నట్టు ఇప్పటికే గమనిస్తే మోతాదును తగ్గించుకోవటానికైనా ప్రయత్నించాలి. అంటే మద్యం అలవాటును మొత్తంగా మానెయ్యటం సాధ్యం కాకపోతే తాగే సమయం, మోతాదులనైనా మార్చుకోవటం మంచిదన్నమాట.

**కడుపు కాస్త ఖాళీగా..**

పడుకునే ముందు కడుపు నిండా తింటే నిద్రకు భంగం కలిగే అవకాశముంది. రాత్రిపూట జీర్ణక్రియ మందగిస్తుంది మరి. పడుకునేముందు ఎక్కువగా తింటే సరిగా జీర్ణం కాదు. తిన్న తర్వాత వెల్లకిలా పడుకోవటం మూలంగా ఛాతీలో మంట, గొంతులోకి ఆమ్లం ఎగదన్నుకు రావటం వంటి సమస్యలూ తలెత్తుతాయి. ఇవీ నిద్రకు ఆటంకం కలిగిస్తాయి.

కాబట్టి రాత్రిపూట కడుపు కాస్త ఖాళీగా ఉంచుకోవటం మంచిది. అలాగే తిన్న వెంటనే పడుకోకుండా చూసుకోవాలి. రెండు, మూడు గంటలైనా వ్యవధి ఇవ్వాలి. కాస్త అటూఇటూ తిరగాలి. వీలైనంత వరకూ రాత్రి 8 గంటలలోపు భోజనం చేస్తే మంచిది. తిన్నది కాస్త జీర్ణం అయ్యాక పడుకుంటే నిద్ర బాగా పడుతుంది.

# క్రీడా సమాచారమ్

## ఈ ఓటమి మాకు ఓ మేల్కొలుపు: హార్దిక్ పాండ్య

**ఇంటర్నెట్ డెస్క్:** ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా సోమవారం ముంబయి ఇండియన్స్ , పంజాబ్ కింగ్స్ మధ్య మ్యాచ్ జరిగింది. తొలుత బ్యాటింగ్ చేసిన ముంబయి 20 ఓవర్లకు ఏడు వికెట్లు నష్టపోయి 184 పరుగులు చేసింది. దీనికి బదులుగా పంజాబ్ 18.3 ఓవర్లలో కేవలం మూడు వికెట్లు నష్టపోయి లక్ష్యాన్ని ఛేదించింది. ఇలా ఈ పోరులో పంజాబ్ కింగ్స్ ఆరు వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్ అనంతరం తమ ఓటమిపై ముంబయి ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్య స్పందించాడు.

'ఈ ఓటమి మాకు ఓ మేల్కొలుపులాంటింది. జట్టు 20 పరుగులు తక్కువ చేసింది. టోర్నీలో ఇంతవరకు చాలా చక్కగా ఆడాం. కానీ, ఈ మ్యాచ్‌లో మాత్రం మా ఉత్తమ ఆటతీరును ప్రదర్శించలేక పోయాం. ఐపీఎల్ అంటేనే ఇలా ఉంటుంది. ముంబయి ఇండియన్స్ అయిదు టైటిల్స్‌ను గెలిచింది. ఇది అంత తేలికైన విషయం కాదు. యాకిలరేటర్ మీద నుంచి మనం కాలు తీస్తే.. ప్రత్యర్థులు గెలవడానికి ప్రయత్నిస్తారు. ఇదో చిన్న తప్పిదం. ఈ ఓటమి నుంచి మేము చాలా నేర్చుకుంటాం' అని హార్దిక్ పాండ్య అన్నాడు.



అలాగే తమ బౌలింగ్ దళం ప్రదర్శన గురించి కూడా హార్దిక్ మాట్లాడాడు. 'మా బౌలర్లు పూర్తి శక్తిసామర్థ్యాల మేరకు ప్రదర్శన చేయలేదు. కొన్ని పేలవమైన బంతులను సంధించారు. మరికొన్ని చక్కటి బంతులకు కూడా పంజాబ్ కింగ్స్ ఆటగాళ్లు పరుగులు రాబట్టారు. మొత్తానికి మా బౌలింగ్‌లో వైఫల్యాలను వారు చక్కగా ఉపయోగించుకున్నారు' అని విశ్లేషించాడు.

## రికీ పాంటింగ్ చాలా స్వేచ్ఛనిచ్చాడు

### - శ్రేయస్ అయ్యర్



**ఇంటర్నెట్ డెస్క్:** ఐపీఎల్ 2025లో భాగంగా సోమవారం ముంబయి ఇండియన్స్ , పంజాబ్ కింగ్స్ మధ్య మ్యాచ్ జరిగింది. ఈ పోరులో పంజాబ్ జట్టు 7 వికెట్ల తేడాతో ముంబయిపై విజయం సాధించింది. ఈ గెలుపుతో పంజాబ్ క్వాలిఫైయర్ 1 స్థానాన్ని సొంతం చేసుకుంది. 2014 తర్వాత మళ్లీ ఇన్ని సంవత్సరాలకు ఆ జట్టు శ్రేయస్ అయ్యర్ నాయకత్వంలో వరుస విజయాలను దక్కించుకొంది. ముంబయితో మ్యాచ్ అనంతరం శ్రేయస్ మాట్లాడాడు. కోచ్ రికీపాంటింగ్ తనకు ఇస్తున్న సహకారం గురించి ప్రస్తావించాడు. 'రికీ పాంటింగ్‌తో నాకు కొన్నాళ్లుగా స్నేహం ఉంది. అతడు మైదానంలో నిర్ణయాలు తీసుకునే విషయంలో చాలా స్వేచ్ఛనిచ్చాడు. అందుకే ఇప్పుడు ఈ ఫలితాలు సాధిస్తున్నాం' అని శ్రేయస్ అన్నాడు.

ప్రియాంశ్ ఆర్య (35 బంతుల్లో 62), జోస్ ఇంగ్లిస్ (42 బంతుల్లో 73) బ్యాటింగ్ గురించి కూడా ప్రస్తావించాడు. 'ప్రియాంశ్ అద్భుతంగా ఆటను ప్రారంభించాడు. యువ క్రికెటర్లు నిర్భయంగా ఆడుతున్నారు. నెట్స్‌లో శ్రమిస్తున్నారు. ఆ ఫలితాలను మైదానంలో చూపిస్తున్నారు. ఇంగ్లిస్ మాత్రమే తన బ్యాటింగ్ ఆర్డర్‌ను మార్చుకుంటూ వస్తున్నాడు. అతడు కొత్త బంతితో ఆడటాన్ని ఇష్టపడతాడు. అతడు మరిన్ని బంతులు ఆడితే బాగుంటుందని నేను అభిప్రాయపడ్డాను. ఇంగ్లిస్ విధ్వంసకరమైన బ్యాటరని మాకు తెలుసు' అని శ్రేయస్ అయ్యర్ వివరించాడు.

## కెప్టెన్సీ విషయంలో గిల్ కన్నా.. పంత్‌కే నా ఓటు: వీరేంద్ర సెహ్వాగ్

**ఇంటర్నెట్ డెస్క్:** టీమ్ఇండియా టెస్ట్ కెప్టెన్ నియామకం విషయంలో పంత్‌కే తన ఓటు అని భారత జట్టు మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ అన్నారు. టెస్ట్ కెరీర్‌కు రోహిత్ శర్మ వీడ్కోలు పలికిన అనంతరం ఆ బాధ్యతలు శుభ్‌మన్ గిల్‌కు దక్కాయి. రిషభ్ పంత్‌ను వైస్‌కెప్టెన్‌గా సెలెక్టర్లు ఎంపిక చేశారు. జూన్ 20 నుంచి టీమ్ఇండియా ఇంగ్లండ్‌లో పర్యటించనుంది. ఇందులో భాగంగా ఐదు టెస్టుమ్యాచ్‌ల సిరీస్ ఆడనుంది. శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీకి ఇది పరీక్షే. నిజానికి జస్ప్రీత్ బుమ్రానే సారథి పదవి వరించేది. కానీ, ఫిట్‌నెస్ సమస్యలు, వర్క్‌లోడ్ వంటి కారణాలతో సెలక్టర్లు కేఎల్ రాహుల్ , రిషభ్ పంత్‌ను కాదని శుభ్‌మన్ గిల్ వైపు మొగ్గుచూపారని టీమ్ఇండియా మాజీ క్రికెటర్ మనోజ్ తివారీ అన్నాడు. దీనిపై భారతజట్టు మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ మాత్రం దీనిపై భిన్నాభిప్రాయం వ్యక్తం చేశాడు.

'కెప్టెన్సీకి గిల్ సెకండ్ బెస్ట్ ఆప్షన్. ఫిట్‌నెస్ సమస్యల వల్ల తుదిజట్టులో ఆడలేని వారికి సారథ్య బాధ్యతలు ఎలా అప్పగిస్తారు. అందుకే సెలెక్టర్లు గిల్‌ను కెప్టెన్‌గా నియమించారు' అని మనోజ్ తివారీ విశ్లేషించాడు. ఈ వ్యాఖ్యలను వీరేంద్ర సెహ్వాగ్ సమర్థిస్తూనే... కెప్టెన్సీ విషయంలో మాత్రం తన ఓటు రిషభ్‌పంత్‌కే అన్నాడు. 'ఈ ఒక్క సిరీస్ కోసం అయితే బుమ్రాను కెప్టెన్‌గా నియమించొచ్చు. దీంతో ఏ ఇబ్బందీ లేదు. కానీ, దీర్ఘకాలానికి సంబంధించి మాత్రం ఈ నిర్ణయం సరైంది కాదు. ఎందుకంటే భారతజట్టు ఓ సంవత్సరంలో పది టెస్టు మ్యాచ్‌లు ఆడుతుందనుకుంటే.. అతడు అన్ని మ్యాచ్‌లకూ అందుబాటులో ఉండలేడు. ఈ నేపథ్యంలో బుమ్రాకు కెప్టెన్సీ బాధ్యతలు ఇవ్వకపోవడం సరైనదే. గిల్‌కు కెప్టెన్సీ అప్పగించిన విషయంలో మనోజ్ తివారీ అభిప్రాయంతో నేను ఏకీభవించను. నా దృష్టిలో టీమ్ఇండియాకు సారథిగా రిషభ్ పంత్ సెకండ్ బెస్ట్ ఆప్షన్. గిల్ మూడో ఆప్షన్' అని వీరేంద్ర సెహ్వాగ్ కుండబద్దలు కొట్టినట్లుగా తన



అభిప్రాయాన్ని చెప్పాడు.

అలాగే.. రిషభ్ పంత్‌కు తాను ఎందుకు మద్దతు ఇస్తున్నాడో వివరించాడు. 'టెస్ట్ క్రికెట్‌కు పంత్ చేసినంతగా, ఇతర ఆటగాళ్లెవరూ చేయలేదు. క్రికెట్ అభిమానులను టెస్ట్ మ్యాచ్‌లు చూసేలా కట్టిపడేసింది విరాట్ . అతడి తర్వాత ఈ పని చేసింది కేవలం పంత్ మాత్రమే. యాక్సిడెంట్ తర్వాత అతడు జట్టులోకి పునరాగమనం చేశాడు. ఆ ప్రమాదపు ఛాయలు తన ఆటపై పడకుండా శ్రమించాడు. ఇప్పుడేమో ఏకంగా టీమ్ఇండియాకు టెస్ట్ ఫార్మాట్లో వైస్ కెప్టెన్ అయ్యాడు. పడిలేచిన కెరటంలా తిరిగొచ్చాడు. అందుకే సెలెక్టర్లు భవిష్యత్తులో అయినా పంత్‌కు కెప్టెన్‌గా పగ్గాలు అప్పగించాలి. చాలా కొద్ది మంది బౌలర్లు మాత్రమే టీమ్ఇండియాకు సారథిగా వ్యవహరించారు. నేను క్రికెట్ ఆడిన కాలంలో కేవలం అనిల్‌కుంబ్లేనే ఆ ఘనత సాధించాడు. అలాగే అతడు ప్రతి మ్యాచ్‌కూ అందుబాటులో ఉన్నాడు' అని సెహ్వాగ్ ముగించాడు.



## పవన్ చిత్రాల్ని ఆపే దమ్ము.. ధైర్యం ఎవరికీ లేవు: దిల్‌రాజు

పవన్ కల్యాణ్ సినిమాల్ని ఆపే దమ్ము, ధైర్యం ఎవరికీ లేవున్నారు ప్రముఖ నిర్మాత, టీఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్‌రాజు). 'హరి హర వీరమల్లు' చిత్రమే లక్ష్యంగా థియేటర్ల బంద్‌ను తెరపైకి తీసుకొచ్చారన్నది కేవలం అపోహేనని.. అసలు బంద్ చేయాలన్న ఉద్దేశమే ఎవరికీ లేదని.. కానీ, ఆ విషయంలో సమాచారం తప్పుగా వెళ్లిందని దాన్ని వెంటనే ఇటు తెలుగు చలన చిత్ర వాణిజ్య మండలైనా, అటు ఎగ్జిబిటర్లైనా ఖండించి ఉంటే ఇంత సమస్య జరిగేది కాదన్నారు. ఏపీ, తెలంగాణ రెండు ప్రభుత్వాలు చిత్ర పరిశ్రమకు పెద్దన్న లెక్కని.. ఎప్పుడూ పరిశ్రమకు అండగా ఉంటామని రెండు ప్రభుత్వాలు హామీ ఇచ్చాయని తెలిపారు. ఈ పరిశ్రమలోని సమస్యల్ని పరిష్కరించుకోగలగాలంటే ముందు ఇక్కడ అందరిలో ఐక్యత రావాలని.. అప్పుడే ఏదైనా సాధించగలుగుతామని చెప్పారు. ఈ మేరకు సోమవారం హైదరాబాద్‌లో జరిగిన విలేకర్ల సమావేశంలో దిల్‌రాజు మాట్లాడారు. థియేటర్ల విషయంలో కొన్ని మీడియా సంస్థలు 'ఆ నలుగురు' అంటూ ఇష్టారీతిన వార్తలు రాస్తున్నాయని.. అందులోకి తన పేరును తీసుకురావొద్దని కోరారు.

"నైజాంలో 370 సింగిల్ స్క్రీన్ థియేటర్లు ఉంటే.. మా ఎస్వీసీ వద్ద ఉన్నవి కేవలం 30 థియేటర్లు మాత్రమే. ఏషియన్, సురేశ్ కంపెనీల్లో 90 ఉన్నాయి. మిగతా థియేటర్లను వాటి యజమానులు, వాళ్లకు సంబంధించిన వాళ్లు మాత్రమే నడుపుతున్నారు. ఇక వీటితో పాటు మాకు ఉత్తరాంధ్రలో 20థియేటర్లు ఉన్నాయి. ఇక థియేటర్ల బంద్ అనే ప్రచారం విషయానికొస్తే.. ఈస్ట్ గోదావరిలో ఓ వ్యక్తితో మొదలైన సమస్యను అనవసరంగా తెలంగాణకు ఆపాదించారు"న్నారు. ఈ నెల 18న తెలంగాణ, ఏపీ ఎగ్జిబిటర్లతో ఓ మీటింగ్ జరిగినప్పుడు.. కొందరు తమ సమస్యలకు పరిష్కారం దొరక్కపోతే జూన్ 1నుంచి థియేటర్లు బంద్ చేస్తామని అనగానే.. తాను వారించానని చెప్పారు. అనంతరం వాళ్లూ తన నిర్ణయంతో ఏకీభవించినట్లు తెలిపారు.

ఇండస్ట్రీలో అందరూ ఎవరి దారి వారిదన్నట్లుగా ఉన్నారని.. తమకేమైనా సమస్య వస్తే వ్యక్తిగతంగా వెళ్లి ప్రభుత్వాన్ని కలుస్తున్నారు తప్ప.. సమష్టిగా వెళ్లి సమస్యల్ని పరిష్కరించుకోవాలన్న ఆలోచన చేయట్లేదని చెప్పారు. నిజానికిది నిర్మాతలంతా కలిసి పెట్టాల్సిన ప్రెస్‌మీట్ అని.. కానీ, ఎవరికి వారే వ్యక్తిగతంగా మీడియాతో మాట్లాడుతున్నారని... కలిసి కూర్చొని మాట్లాడితే ఎవరేం మాట్లాడతారోనన్న భయం వల్లే ఇలా జరుగుతోందని చెప్పారు. అందరూ కలిసుంటే బాగుంటుందని.. కానీ, అది కుదరట్లేదని దిల్‌రాజు ఆవేదన వ్యక్తం చేశారు. గత ఏపీ ప్రభుత్వ హయాంలో ప్రతిదానికి భయపడుతూ ఉండేవాళ్లమని.. కానీ, ఇప్పుడు ఏపీ ప్రభుత్వం ఇండస్ట్రీకి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తోందని ఈ విషయంలో పవన్ కల్యాణ్ అందిస్తున్న సహకారాన్ని మర్చిపోలేమని.. ఆయన మాకు పెద్దన్న లాంటి వారని.. తను తిడితే పడతామని.. తాజాగా ఇండస్ట్రీలో చోటు చేసుకున్న పరిస్థితులు ఆయనకు కోపం తెప్పించాయన్నారు.

## రాష్ట్ర అధ్యక్ష హోదాలో పాల్గొనడం నా అదృష్టం

### మహానాడులో పల్లా శ్రీనివాసరావు



**కడప, (విశాఖ సమాచారమ్):-** టిడిపి రాష్ట్ర అధ్యక్ష హోదాలో మహానాడులో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని పల్లా సింహాచలం అన్నారు. కడపలో మంగళవారం ప్రారంభమైన మహానాడు పండగలో ఆయన ప్రసంగ వివరాలు...

మహానాడుకు తరలివచ్చిన నేతలు, కార్యకర్తలకు ఘన స్వాగతం పలుకుతున్నా.

కడప జిల్లా ప్రజానీకానికి, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలకు, నమస్కారాలు తెలియజేస్తున్నా.

నేను మొదట కార్యకర్తగా మహానాడుకు వచ్చాను.. ఆతరువాత గాజువాక ప్రజానీకం ఆశీర్వాదంతో గాజువాక ఎమ్మెల్యేగా.. నేడు రాష్ట్ర అధ్యక్ష హోదాలో తెలుగుదేశం పార్టీ కుటుం సభ్యులతో పాల్గొనడం ఆనందంగా ఉంది. ఈ అవకాశం కల్పించిన జాతీయ అధ్యక్షులకు నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

అనుక్షణం భుజం తట్టి సహకారం అందిస్తున్న లోకేష్ బాబుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అలాగే నేను వేసే ప్రతి అడుగులో నాకు సహకరిస్తున్న సీనియర్ నాయకులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నా. రాష్ట్ర అధ్యక్షునిగా మొదటి ప్రసంగం చేస్తున్నందుకు నా జీవితంలో మరచిపోలేను ఇది నాకు దొరికిన గౌరవం ఒక్కటే కాదు.. పార్టీ సిద్ధాంతాలపై నమ్మకానికి ప్రతీక. పార్టీ సిద్ధాంతాలకు ఎవరైతే కట్టుబడి ఉంటారో వారికి ఉన్నత స్థానం దక్కుతుందనడానికి నేనే నిదర్శనం. కడపలో మహానాడు పెడదామంటే ఎన్నో అపోహలు పెట్టారు.

కాని ఇక్కడికి వచ్చాక కడప ప్రజలు ఇచ్చిన సహకారం.. తెలుగుదేశం శ్రేణులు ఇచ్చిన తోడ్పాటు చాలా అద్భుతం. ఈ మహానాడు వేదికగా.. కడప ఖ్యాతిని ప్రపంచానికి తెలియజేస్తున్నాం. ప్రజలే దేవుళ్ళు.. సమాజమే దేవాలయం అనే నినాదంతో మన పార్టీ ముందుకు వెళ్తుంది. నందమూరి ఆశయాలు.. చంద్రబాబు విజన్ తో ప్రజా శ్రేయస్సుకోసం పనిచేయాలి. నాడు విజన్ 2020 అంటే అందరూ నవ్వారు కాని 2020 వచ్చాక చంద్రబాబు విజన్ అంటే ఏంటో ప్రజలకు అర్థం అయ్యింది. వాట్ సీబీఎన్ థింక్ టుడే ది నేషన్ థింక్ టుమారో అనే నినాదం మొదలైంది. అందరం విజనరీ నాయకుడి అడుగుజాడల్లో 2047 స్వర్ణాంధ్రకోసం కృషి చేయాలి. తెలుగుదేశం పార్టీకి అనుభవం ఉన్న నాయకత్వం చంద్రబాబు నాయుడు ద్వారా.. యువ నాయకత్వం లోకేష్ బాబు ద్వారా నందమూరి ఆశీస్సులతో మన పార్టీ ఆచంద్రార్థం కొనసాగుతుందని తెలియజేస్తున్నా.

## అనంత ఆత్మబంధువు సర్ థామస్ మన్రో

### ఘనంగా సర్ థామస్ మన్రో 264వ జయంతి వేడుకలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** దత్తమండలాల తొలి ప్రిన్సిపల్ కలెక్టర్‌గా రాయలసీమ అభివృద్ధికి విశేషకృషి చేసిన సర్ థామస్ మన్రో అనంత ఆత్మబంధువుగా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని సీనియర్ రచయిత డా? పి. రమేష్ నారాయణ కొనియాడారు.

మన్రో మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ తోట నాగరాజు ఆధ్వర్యంలో మంగళవారం నగరంలోని స్థానిక టవర్ క్లాక్ వద్ద మన్రో 264వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా మన్రో చిత్రపటానికి అతిథులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా డా. పి.రమేష్ నారాయణ మాట్లాడుతూ, కరువు ప్రాంతమైన అనంతపురము జిల్లా (దత్త మండలాలు) తొలి ప్రిన్సిపల్ కలెక్టర్‌గా మన్రో 1800-07 మధ్య కాలంలో విధులు నిర్వహించారన్నారు. చెరువులు త్రవ్వించడం, విస్తృతస్థాయిలో చెట్లను పెంచడం ద్వారా ఈ ప్రాంతంలోని కరువు నివారణకు ఆనాడే బాటలు వేసిన మహనీయుడు అన్నారు. నిజాయితీ, దార్శనికత కలిగిన మన్రో అధికారులకు ఆదర్శ ప్రాయుడన్నారు. ప్రజాకంటకుల్కైన పాలెగాండ్లను అణచివేసిన ధీశాలి అన్నారు. శాశ్వత శిస్తు విధానం స్థానంలో రైత్వారీ పద్ధతిని దత్త మండలాల్లో ప్రవేశపెట్టిన రైతుబాంధవుడని తెలిపారు.

మన్రో మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ తోట నాగరాజు మాట్లాడుతూ, విదేశీయుడైనప్పటికీ మన్రో భారతీయ సంస్కృతి పట్ల అమిత విశ్వాసం, గౌరవం కలిగి ఉండడం గొప్పవిషయం అన్నారు. ఆ క్రమంలో ఖాద్రి లక్ష్మీ నరసింహస్వామి, గండి ఆంజనేయస్వామి, మంత్రాలయం రాఘవేంద్రస్వామి ఆలయాల అభివృద్ధికి తోడ్పాటునందించిన మహనీయుడన్నారు. మన్రో సేవలను స్ఫూర్తిగా తీసుకొని ప్రతిఒక్కరూ అనంత అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో తెలుగు వెలుగు సంస్థ అధ్యక్షులు టీవీ రెడ్డి, కవి, రచయిత షేక్ రియాజుద్దీన్, ఫైట్ ఫర్ రైట్స్ అధ్యక్షులు కేపీ రాజు, మహాబోధి సాహిత్య వేదిక అధ్యక్షులు దాసన్నగారి కృష్ణమూర్తి, డిస్కవర్ అనంతపురము వ్యవస్థాపకులు ఏజీ అనిల్ కుమార్, ఆశ్రయ కృష్ణారెడ్డి, కవి, పద్య గాయకుడు డా? అంకె రామలింగమయ్య, కోగిర జయచంద్ర, భీమసేన్ రావు, పరమేశ్వరరావు, సీనియర్ జర్నలిస్టులు శేషాద్రి శేఖర్, కొత్తపల్లి అనిల్ కుమార్ రెడ్డి, ఎఫ్ఎఫ్ఆర్ సంస్థ ప్రతినిధులు సాకే సుధాకర్, శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కడపలో మహానాడు చిత్రమాలిక





ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించిన సీఎం చంద్రబాబు, మంత్రి అచ్చెన్నాయుడు, పార్టీ నాయకులు





ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించిన సీఎం చంద్రబాబు, మంత్రి అచ్చెన్నాయుడు, పార్టీ నాయకులు






VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press
Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123, vspnews4@gmail.com